



www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 6 జనవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 291 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## యూపీఎస్సీ తరహాలో టీఎస్‌పీఎస్సీ

• 2లో

శాశ్వత ప్రాతిపదికన సిబ్బంది కేటాయింపు: సీఎం రేవంత్
పరీక్షల నిర్వహణపై యూపీఎస్సీ చైర్మన్ మనోజ్‌సోనితో భేటీ
రక్షణ భూములు, నిధుల విడుదలపై కేంద్ర మంత్రులకు వినతి



# రక్షణ శాఖ భూములను బదలాయించండి..

-రక్షణ శాఖ మంత్రిని కోరిన సీఎం రేవంత్ రెడ్డి
-కేసీఆర్ అసమర్థతతోనే ఉద్యోగాల జాప్యం
-ఈ ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు నింపాలి
-పారదర్శకతకు మార్గాలు చూపండి
-యూపీఎస్సీ చైర్మన్‌ను కోరిన సీఎం రేవంత్
-ఉత్తమ్‌తో కలిసి చైర్మన్‌తో గంటన్నర భేటీ
-టీఎస్‌పీఎస్సీలో అందరికీ శిక్షణకు విజ్ఞప్తి
-అంగీకరించిన యూపీఎస్సీ చైర్మన్ మనోజ్ సోనీ
-వెనకబడిన ప్రాంతాలకు 1800 కోట్ల నిధులేవీ?
-ఆర్థిక మంత్రి నిర్మలతో భేటీలో రేవంత్ ప్రస్తావన



**హైదరాబాద్, జనవరి 5 (అక్షరం న్యూస్)**
హైదరాబాద్ నగరంలో రహదారులు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణ శాఖ పరిధిలో ఉన్న భూములను కేటాయించాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌ను ఢిల్లీలోని ఆయన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి శుక్రవారం సాయంత్రం కలిశారు. ఈ సందర్భంగా రక్షణ శాఖ భూములను బదలాయించాలని కోరారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు మెహిదీపట్నం రైతు బజార్ వద్ద స్కైవాక్ నిర్మిస్తున్నామని, ఇందుకోసం అక్కడ ఉన్న రక్షణ శాఖ భూమి 0.21 హెక్టార్లను బదిలీ చేయాలని రాజ్‌నాథ్‌సింగ్‌ను రేవంత్ రెడ్డి కోరారు.

మిగతా 2లో..

## ఆటోను.. బైక్‌ను.. రోడ్డు దాటుతున్నవారిని ఢీకొట్టి.. వ్యాన్ బీభత్సం

ముగ్గురు చిన్నారులు సహా ఐదుగురి దుర్మరణం
మరో ముగ్గురికి తీవ్రగాయాలు..
మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ వద్ద ఘోరం
పోలీసుల నిర్లక్ష్యం వల్లేనంటూ స్థానికుల ఆగ్రహం
జడ్చర్ల రూరల్ సీఐ, బాలానగర్,
రాజాపూర్ ఎస్సైలపై దాడికి యత్నం
మరో ఘటనలో బైక్‌ను ఢీకొన్న టిప్పర్
తండ్రి, కొడుకు దుర్మరణం
హైదరాబాద్ శివారు కుంట్లూరు వద్ద ప్రమాదం

• 2లో



## సంక్రాంతి పండక్కి మహిళలకు ఆర్టీసీ గుడ్‌న్యూస్



• 2లో

## సంక్షేమ పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ కుట్ర

**హైదరాబాద్, జనవరి 5 (అక్షరం న్యూస్)**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు లబ్ధి కలిగిస్తున్న సంక్షేమ పథకాలను రద్దు చేసేందుకు కుట్ర చేస్తున్నదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. బీఆర్‌ఎస్ ప్రస్తుత ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్‌చార్జిలతో కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ%%% ప్రజలకు లబ్ధి కలిగించే సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేయడం పట్ల పార్టీ తరఫున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. గృహలక్ష్మి, దళిత బంధు, గొర్రెల పంపిణీ వంటి పథకాలను రద్దు చేయకుండా లబ్ధిదారుల తరఫున ప్రభుత్వం పైన ఒత్తిడి తెస్తామని చెప్పారు. దళిత బంధు, గొర్రెల పంపిణీ రద్దు చేయడం అంటే బలహీనవర్గాలకు, దళితులకు తీరని ద్రోహం చేసినట్లేనని తెలిపారు. పట్టణాలకు గత ప్రభుత్వం కేటాయించిన నిధులు, ఆర్ అండ్ బీ, పంచాయితీ రాజ్ రోడ్ల వంటి అభివృద్ధి కార్యక్రమాలను కూడా రద్దు చేస్తున్నదని కేటీఆర్ అన్నారు

మిగతా 2లో..

## నిరసన కార్యక్రమాలకు కెటిఆర్ పిలుపు



## ఈడీ అధికారులపై దాడి

బెంగాల్‌లో రెచ్చిపోయిన టీఎంసీ మద్దతుదారులు
ముగ్గురు అధికారులకు గాయాలు
మొబైల్‌ఫోన్లు, ల్యాప్‌టాపలను లాగేసుకున్న అల్లరిమూక
800 నుంచి 1000 మంది దాకా దాడికి పాల్పడ్డారు: ఈడీ
రాజ్యాంగపరంగా తగినచర్యలు తీసుకుంటా: గవర్నర్ బోస్
రాష్ట్రపతి పాలన విధించాలని బీజేపీ, కాంగ్రెస్ డిమాండ్

కోల్‌కతా, జనవరి 5: రేషన్ కుంభకోణానికి సంబంధించి టీఎంసీ నేత షాజహాన్ షేక్ ఇంట్లో సోదాలు చేసేందుకు వెళ్లిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులపై.. ఆయన అనుచరులు, టీఎంసీ మద్దతుదారులు తీవ్ర స్థాయిలో దాడికి పాల్పడ్డారు. వారితోపాటు

మిగతా 2లో..



## నేడు ఎల్1 కక్ష్యలోకి ఆదిత్య

ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వెల్లడి
జేఎన్‌టీయూహెచ్ 12వ స్నాతకోత్సవ కార్యక్రమానికి హాజరు
సోమనాథ్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిన జేఎన్‌టీయూ




• 2లో

## రైతుబంధు ఏమాయె?

-డిసెంబర్ 9 లోపే వేస్తామని.. ఈ మోసమేంది?
-రైతుబంధు కోసం మేం సిద్ధంచేసిన డబ్బు ఏమైంది?
-రైతులను అవమానించిన కాంగ్రెస్ సర్కార్: నిరంజన్‌రెడ్డి
-ఓటర్లను మోసం చేసిన కాంగ్రెస్: మధుసూదనాచారి



**హైదరాబాద్, జనవరి 5 (అక్షరం న్యూస్)**
రైతులను అవమానించిన కాంగ్రెస్ ప్రభుత్వం బేషరతుగా క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో 11 దఫాలుగా అత్యంత పారదర్శకంగా రైతులకు రైతుబంధు డబ్బులు వేశామని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో అది లోపించిందని విమర్శించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, సీనియర్ నేత మహేశ్వర్‌రెడ్డి తదితరులతో కలిసి నిరంజన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. 'ఎన్నికల సమయంలో రైతులను కాంగ్రెస్ మోసం చేసింది. ఎన్నికలు అయిపోగానే ఏర్పడేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రభుత్వం ఏర్పా టు కాగానే డిసెంబర్ 9 నుంచి రైతుబంధు ను ఎకరానికి రూ.15 వేల చొప్పున వేస్తామని ఆ పార్టీ నేతలు ప్రకటించారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ ఇస్తామని చెప్పారు. వాళ్ల ప్రభుత్వం ఏర్పడి 27 రోజు లు అవుతున్నా ఇంకా వాటి ఊసేలేదు. రైతుల కష్టాలు తెలిసిన బీఆర్‌ఎస్ ప్రభు త్వం బాధ్యతగా రైతుబంధుకు నిధులు సేకరించి, రైతులకు వేయాలని సిద్ధపడితే

మిగతా 2లో..

## వేర్వేరుగా ఉప ఎన్నిక

-ఎమ్మెల్యే కోటా 2 ఎమ్మెల్సీ సీట్లూ కాంగ్రెస్‌కే!
-ప్రతి సీటుకు 119 ఎమ్మెల్యేలూ ఓటర్లే.. ఎన్నికల సంఘం నిర్ణయం
-బూత్‌లు, బ్యాలెట్ వేరేనంటూ అసెంబ్లీ సంయుక్త కార్యదర్శికి లేఖ
-పదవీ కాలం ఒకటే ఉన్నా వేర్వేరుగా ఎన్నిక నిర్వహణకు ఆదేశం
-రాష్ట్రంలో తొలిసారిగా ఈ తరహాలో ఎన్నికలు
-వివరణ కోరుతూ ఈసీకి అసెంబ్లీ కార్యాలయం లేఖ
-నిరుడు ఇదే రీతిన జరిగిన ఎన్నికలో యూపీలో 2 సీట్లు గెలిచిన బీజేపీ




**హైదరాబాద్, జనవరి 5 (అక్షరం న్యూస్)**
రాష్ట్రంలో రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అయ్యాయి. బీఆర్‌ఎస్ నుంచి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డి రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. వీటికి జనవరి 29వ తేదీన ఎన్నికలు జరపాలంటూ కేంద్ర ఎన్నికల కమిషన్ తాజాగా షెడ్యూలు విడుదల చేసింది. ఇది పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. రెండు ఎమ్మెల్సీ స్థానాలనూ కాంగ్రెస్ గెలుచుకోవడానికి, తమకు రావాల్సిందని భావిస్తున్న ఒక ఎమ్మెల్సీ సీటును బీఆర్‌ఎస్ కోల్పోవడానికీ కారణమవుతోంది. తెలంగాణలోని రెండు సీట్లకు విడివిడిగానే ఎన్నిక నిర్వహించాలని

మిగతా 2లో..

# రక్షణ శాఖ భూములను బదలాయించండి..

ఆ ప్రాంతంలో స్కైవే నిర్మాణం పూర్తి కావస్తున్న ఆ భూమిని వెంటనే బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి రాజ్‌నాథ్ సింగ్ సుముఖత వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుంచి కరీంనగర్ వెళ్లే రాజీవ్ రహదారిలో ప్యారడైజ్ జంక్షన్ నుంచి అవుటర్ రింగు రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం, ఎంట్రీ, ఎగ్జిట్ ర్యాంపుల నిర్మాణానికి మొత్తంగా 11.30 కిలోమీటర్ల కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అవసరమని దానిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని రక్షణ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. నాగ్‌పూర్ హైవే (ఎన్‌హెచ్-44)పై కండ్లకోయ సమీపంలోని ప్యారడైజ్ జంక్షన్ నుంచి అవుటర్ రింగ్ రోడ్డు వరకు ఎలివేటెడ్ కారిడార్ మొత్తంగా 18.30 కిలోమీటర్ల మేర ప్రతిపాదించామని, అందులో 12.68 కిలోమీటర్ల మేర ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి, నాలుగు ప్రాంతాల్లో ఎగ్జిట్, ఎంట్రీలకు, భవిష్యత్తులో డబుల్ డెక్కర్ (మెట్రో కోసం) కారిడార్, ఇతర నిర్మాణాలకు మొత్తంగా 56 ఎకరాల రక్షణ శాఖ భూములు బదిలీ చేయాలని కోరారు. సీఎం విజ్ఞప్తులకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు.

నిధులు విడుదల చేయండి

తెలంగాణకు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కింద 2019-20, 2021-22 నుంచి 2023-24 వరకు సంవత్సరానికి రూ.450 కోట్ల చొప్పున విడుదల చేయాల్సిన రూ.1800 కోట్లు విడుదల చేయాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజప్తి చేశారు. 15వ ఆర్థిక సంఘం నుంచి తెలంగాణకు రావాల్సిన రూ.2,233.54 కోట్లు త్వరగా విడుదల చేయాలని కోరారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ ఏడాది చివరికల్లా రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడానికి వీలుగా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేయాలనుకుంటున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ప్రక్షాళన కార్యక్రమానికి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సహాయం కావాలని అభ్యర్థించారు. శుక్రవారం ఆయన తన మంత్రివర్గ సహచరుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి యూపీఎస్సీ కార్యాలయాన్ని సందర్శించారు. యూపీఎస్సీ చైర్మన్ మనోజ్ సోనీ, కార్యదర్శి శశిరంజన్ కుమార్‌తో గంటన్నర పాటు భేటీ అయ్యారు. యూపీఎస్సీ తరహాలో టీఎసపీఎస్సీని తీర్చిదిద్దేందుకు సోనీ సహకారం కోరారు. యూపీఎస్సీలో పారదర్శకత, అవినీతి మరక లేకుండా ఇంత సుదీర్ఘ కాలం పాటు అత్యంత సమర్థవంతంగా పని చేయడంపై సీఎం ఆరా తీశారు. వందేళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన యూపీఎస్సీ నిర్దిష్ట కాలపరిమితిలోనే నోటిఫికేషన్‌లు జారీ చేయడం, పరీక్షలు, ఇంటర్వ్యూల నిర్వహణ, నియామక ప్రక్రియను చేపట్టడం.. అన్నింటా పారదర్శకత పాటించడం అభినందనీయమని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు. టీఎస్పీఎస్సీని యూపీఎస్సీ అడుగుజాడల్లోనే తీర్చిదిద్దాలని భావిస్తున్నామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం టీఎసపీఎస్సీ చైర్మన్, సభ్యుల నియామకాలను కూడా రాజకీయం చేసిందని, దాన్నో రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చిందని, ఆ కారణంగానే వరుసగా పేపర్ లీకులు జరిగాయని ఈ సందర్భంగా రేవంత్ ప్రస్తావించారు. టీఎసపీఎస్సీ ఆధ్వర్యంలో జరిగిన నోటిఫికేషన్ల జారీ, పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడి మొత్తం ఒక ప్రహసనంలాగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.

నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యంగా తెలంగాణ ఏర్పడితే, కేసీఆర్ నేతృత్వంలోని గత ప్రభుత్వం నిర్లక్ష్యం, అసమర్థత కారణంగా నియామకాల లక్ష్యం నెరవేర్చడంలో తీవ్ర జాప్యం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలోనే రాజకీయ ప్రమేయం లేకుండా చైర్మన్, సభ్యుల నియామకం చేపట్టాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. టీఎసపీఎస్సీలో అవకతవలకు తావు లేకుండా సిబ్బందిని శాశ్వత ప్రాతిపదికన నియమిస్తామని చెప్పారు. రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో నూతన విధానాలు, పద్ధతులను పాటించాలని భావిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియామకాల ప్రక్రియ మీద దృష్టి సారించడం అభినందనీయమని యూపీఎస్సీ చైర్మన్ ప్రశంసించారు. యూపీఎస్సీలోనూచైర్మన్, సభ్యుల నియామకంలో రాజకీయ ప్రమేయానికి తావు ఉండదని చెప్పారు. సమర్థత ఆధారంగా ఎంపిక ఉంటుందని తెలిపారు. టీఎసపీఎస్సీని యూపీఎస్సీ తరహాలో తీర్చిదిద్దేందుకు రాష్ట్ర కమిషన్‌లో చైర్మన్‌తోపాటు సభ్యులందరికీ శిక్షణ ఇచ్చేందుకు యూపీఎస్సీ చైర్మన్ అంగీకరించారు. టీఎస్పీఎస్సీ సచివాలయ సిబ్బంది కూడా అవగాహన తరగతులు నిర్వహించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎం ప్రిన్సిపల్ కార్యదర్శి వి.శేషాద్రి, టీఎసపీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్, అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి వాణీ ప్రసాద్ పాల్గొన్నారు.

నిధులు విడుదల చేయండి

రేవంత్, ఉత్తమ్‌లు శుక్రవారం సాయంత్రం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలసీతారామన్‌తో ఆమె కార్యాలయంలో భేటీ అయ్యారు. తెలంగాణకు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కింద కొన్నేళ్లుగా పేరుకుపోయిన బకాయిలు రూ.1800 కోట్లు విడుదల చేయాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. 15వ ఆర్థిక సంఘం నుంచి తెలంగాణకు రావాల్సిన రూ.2,233.54 కోట్లు త్వరగా విడుద ల చేయాలని కోరారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

గురువారం ఉదయం హైదరాబాద్ నుంచి ఢిల్లీకి వచ్చిన సీఎం రెండు రోజుల పాటు తీరిక లేకుండా గడిపారు. తొలి రోజు గురువారం రాష్ట్ర పునర్విభజన చట్టం సమస్యలపై కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాతో భేటీ అయ్యారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా కోసం జల్‌శక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను, హైదరాబాద్ మెట్రో విస్తరణ, మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం కేంద్ర గృహ నిర్మాణ పట్టణాభివృద్ధి మంత్రి హర్‌దీపసింగ్ పురీతో భేటీ అయ్యారు. రెండో రోజూ ఢిల్లీలో అంతే బిజీగా గడిపిన సీఎం రాత్రి హైదరాబాద్‌కు బయలుదేరారు.

## ఆటోను.. బైక్‌ను.. రోడ్డు దాటుతున్నవారిని ఢీకొట్టి.. వ్యాన్ బీభత్సం

**జడ్చర్ల/బాలానగర్ మన్సూరాబాద్, జనవరి 5 (అక్షరం న్యూస్)**

మృత్యు శకటంలా దూసుకొచ్చిన ఓ వ్యాను బీభత్సమే సృష్టించింది. రోడ్డును దాటుతున్న ఆటోను, ఓ బైక్‌ను ఢీకొట్టింది! ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు చిన్నారులు సహా నలుగురు.. రోడ్డు దాటుతున్న ఓ బాలుడు దుర్మరణం పాలయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల కేంద్రంలోని ప్రధానకూడలి వద్ద శుక్రవారం సాయంత్రం ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చెల్లాచెదురుగా పడ్డ మృతదేహాలు.. రక్త ధారలతో ఘటనాస్థలిలో భీతావహ పరిస్థితి నెలకొంది. బాలానగర్ మండల కేంద్రంలోని సంతబజారులో ఎప్పటిలాగే శుక్రవారం సంత జరిగింది. మోతీఘనపూర్, నందారం, కల్లేపల్లి గ్రామాలకు చెందిన 15 మంది అంగట్లో కూరగాయలు కొనుక్కొని ఆటోలో తిరుగు ప్రయాణమయ్యారు. ఈ ఆటో రోడ్డు దాటుతుండగానే హైదరాబాద్ నుంచి జడ్చర్ల వైపు వెళ్తున్న డీసీఎం అతివేగంగా వచ్చి ఆటోను ఢీకొట్టింది. అదే వేగంలో ఓ బైకును ఢీకొట్టింది. ఆటోలో ఉన్నవారిలో బీబీనగర్‌కు చెందిన జున్ను (2), పన్నీ (65), మోతీఘనపూర్‌కు చెందిన పింకీ (8), అక్కడికక్కడే మృతిచెందారు. ఆటోలోని ప్రయాణికుల్లో మోతీఘనపూర్‌కు చెందిన సునీత (32) తీవ్ర గాయాలయ్యాయి. ఇక తల్లిదండ్రులతో కలిసి రోడ్డు దాటుతుండగా ప్రమాదానికి గురైన ఆటో తగలడంతో బాలానగర్‌కు చెందిన జశ్వంత్ (10)కూ గాయాలయ్యాయి. సునీత, జశ్వంత్‌ను మహబూబ్‌నగర్ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతిచెందారు. రోడ్డు దాటుతుండగా మౌనిక అనే మహిళ, బైకుపై ఉన్న ఇద్దరూ తీవ్ర గాయాలయ్యాయి. ఈ ముగ్గురూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

స్థానికుల రాస్తారోకో

బాలానగర్ మండల కేంద్రంలోని ముఖ్యకూడలిలో మృతుల కుటుంబసభ్యులు, స్థానికులు ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ప్రమాదానికి పోలీసుల అలసత్వమే కారణమంటూ జాతీయ రహదారిపై బైఠాయించారు. పరిస్థితి ఉద్రిక్తతంగా మారడం, దాడులు జరిగే అవకాశం ఉండటంతో అక్కడి నుంచి బాలానగర్ ఎస్సై శ్రీనివాసులు వెళ్లిపోయారు. తర్వాత అక్కడికి జడ్చర్ల రూరల్ సీఐ జమ్ములప్ప, రాజాపూర్ ఎస్సై వెంకట్‌రెడ్డి చేరుకోగా వారిపై జనం దాడికి ప్రయత్నించారు. అనంతరం ఆటో, బైకును ఢీ కొట్టిన డీసీఎంకు బాధిత కుటుంబాల సభ్యులు, స్థానికులు నిప్పంటించారు. మృతుల కుటుంబసభ్యులు, స్థానికులు 2 గంటలపాటు రోడ్డుపై బైఠాయించడంతో రహదారికి ఇరువైపులా 10 కిలోమీటర్ల మేర వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

టిప్పర్ ఢీకొట్టడంతో తండ్రీకొడుకులు..

హైదరాబాద్ శివారు కుంట్లూరు సమీపంలో ఘోరం జరిగింది. ఓ బైక్‌ను టిప్పర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు తండ్రీకొడుకులు దుర్మరణంపాలయ్యారు. టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణం అని భావిస్తున్నారు. పోలీసులు, మృతుల బంధువుల కథనం ప్రకారం.. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కుత్బుల్లాపూర్‌లో కుతాడి కుమార్ (40), సుగుణ దంపతులు నివాసం ఉంటున్నారు. వీరికి కుమారులు ప్రశాంత్, ప్రదీప్(13), మదన్ ఉన్నారు. కుంట్లూరు రావినారాయణరెడ్డి కాలనీకి సమీపంలో సీపీఐ ఆధ్వర్యంలో సుమారు ఏడాది కిందట గుడిసెలు వేశారు. ఆ గుడిసెల్లో కుమార్ దంపతులు కూడా ఒక గుడిసె వేసుకున్నారు. గురువారం రాత్రి కుమార్, సుగుణ తమ రెండో కుమారుడు ప్రదీపను తీసుకొని గుడిసె వద్దకు వెళ్లారు. రాత్రి అక్కడే పడుకున్నారు. తాను పనికి వెళ్లాల్సి ఉండటం, ప్రదీప్ బడికి వెళ్లాల్సి ఉండటంతో కొడుకును బైక్‌పై ఎక్కించుకొని కుమార్ తెల్లవారుజామున 4:45కు కుత్బుల్లాపూర్‌లోని ఇంటికి బయలుదేరాడు. పాపయ్యగూడ చౌరస్తా వద్ద వీరు ప్రయాణిస్తున్న బైక్‌ను వెనుక నుంచి వేగంగా వచ్చిన టిప్పర్ ఢీకొట్టింది. కుమార్‌పై నుంచి టిప్పర్ చక్రాలు వెళ్లడంతో అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. టిప్పర్ ముందు భాగంలో బైకుతో పాటు ప్రదీప్ ఇరుక్కుపోగా సుమారు 100 మీటర్ల మేర ముందుకు లాక్కుపోయింది. ఈ క్రమంలో బైకు పెట్రోల్ ట్యాంక్ పగిలి మంటలు చెలరేగాయి. ఆ మంటల్లోనే బాలుడు ప్రదీప్ మృతదేహం పూర్తిగా కాలిపోయింది. బయలుదేరిన కొద్దిసేపటికే భర్త, కుమారుడు ఇక లేరని తెలిసి.. సుగుణ గుండెలవిసేలా రోదించింది.

## రైతుబంధు ఏమాయె?

ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది

కాంగ్రెస్ పార్టీ కాదా? మేం సిద్ధం చేసిన సొమ్మును ప్రభుత్వం ఏర్పడగానే ఇవ్వాల్సిందిపోయి కాలయాపన చేయటంలో ఆంతర్యం ఏమి టి? ఆ నిధులు ఎక్కడికి పోయాయి? ఇప్పటివరకు ఒక్క ఎకరం ఉన్న రైతులకు కూడా రైతుబంధు పడలేదు' అని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేసీఆర్ ప్రభుత్వం 11 దఫాల్లో రూ.72,815 కోట్లను రైతులకు రైతుబంధు రూపంలో అందించిందని గుర్తుచేశారు. ఎంతమందికి రైతుబంధు వేశాం? ఎన్ని ఎకరాలలోపు వారికి ఇచ్చాం? అనేది వ్యవసాయశాఖ నుంచి ఏ రోజుకు ఆ రోజు అన్ని వివరాలను అందించామని, ఇప్పుడు ఆ పారదర్శక ఏది? అని ప్రశ్నించారు.

మేధావుల నోళ్లకు ఇప్పుడేమైంది?

బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఎక్కడో ఒకచోట చిన్న పొరపాటు జరిగినా ఒంటికాలిపై లేచిన కొంతమంది మేధావులు ఇప్పు డు రైతుల సమస్యలపై ఎందుకు మాట్లాడటంలేదని నిరంజన్‌రెడ్డి ప్రశ్నించారు. రైతులంతా పెట్టుబడిసాయం కోసం ఎదురుచూస్తుంటే, కుంటిసాకులతో కాలయాపన చేస్తున్న ఈ సర్కారును ఎందుకు ప్రశ్నించ టం లేదని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేయటమే కాకుండా అవమానించిందని మండిపడ్డారు. ఇందు కు ప్రభుత్వం బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ధాన్యానికి కనీస మద్దతు ధరతోపాటు క్వింటాలు కు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పిన కాం గ్రెస్, ఎంతమంది రైతులకు బోనస్ ఇచ్చిందని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పటయ్యాక నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయని విమర్శించారు. ప్రజలకు సన్నబియ్యం ఇస్తామని చెప్పిన ప్రభుత్వం, మార్కెట్‌లో ధరలను నియంత్రించటంలో విఫలమైందని దుయ్యబట్టారు. బీఆర్‌ఎస్‌పై కక్షసాధించాలనే కుతూహలాన్ని మాని పాలనపై దృష్టిసారించాలని సూచించారు.

బీఆర్‌ఎస్‌ది బాధ్యత, కాంగ్రెస్‌ది బాధ్యతారాహిత్యం

బీఆర్‌ఎస్ బాధ్యతగల పార్టీ అయితే కాంగ్రెస్ బాధ్యతారాహిత్య పార్టీ అని ఎమ్మెల్సీ మధుసూదనాచారి విమర్శించారు. నమ్మి ఓటేసిన ప్రజలను ఆ పార్టీ ఇబ్బందులకు గురిచేస్తున్నదని ఆరోపించారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలు అసెంబ్లీ ఎన్నికల ఓటమి నుంచి తేరుకొని లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు కోసం తిరిగి సన్నద్ధం అవుతున్నారని సమీక్షా సమావేశాలు స్పష్టమైన సంకేతాలు ఇస్తున్నాయని పేర్కొన్నారు. పార్లమెంట్ సెగ్మెంట్లవారీగా నిర్వహిస్తున్న సమీక్షల్లో పార్టీ శ్రేణులు విలువైన సూచనలు చేస్తున్నాయని తెలిపారు. అందరి అభిప్రాయాల ను పరిగణనలోకి తీసుకొని ముందుకు పోతామన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ ప్రజలు: రంజిత్‌రెడ్డి

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీదే ఘన విజయమని చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో బీఆర్‌ఎస్ పార్టీకి లక్షకు పైగా ఓట్ల మెజారిటీ వచ్చిందని తెలిపారు. పార్లమెంట్‌లో తెలంగాణ వాదం వినిపించే ఏకైక పార్టీ బీఆర్‌ఎస్ అని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ అజెండాతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు, కాంగ్రెస్‌కు 1.85 శాతం ఓట్లు మాత్రమే తేడా ఉన్నదని గుర్తుచేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తమకు ఒక పాఠం లాంటిదన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయడానికి కనీసం వంద రోజు ల సమయం ఇవ్వాలని భావించామని, ప్రభుత్వం వాటిని అమలు చేయ డం మాని బీఆర్‌ఎస్‌పై బురదజల్లటమే పనిగా పెట్టుకోవటంతో తాము మాట్లాడాల్సి వస్తున్నదని తెలిపారు.

## నేడు ఎల్1 కక్ష్యలోకి ఆదిత్య

**హైదరాబాద్, జనవరి 5 (అక్షరం న్యూస్)**

సూర్యుడి రహస్యాల గుట్టు విప్పేందుకు ప్రయోగించిన ఆదిత్య ఎల్1 శాటిలైట్‌ను శనివారం సాయంత్రం 4 గంటలకు లాగ్రాంజ్ పాయింట్ 1 కక్ష్యలోకి ప్రవేశపెడుతామని ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ వెల్లడించారు. హైదరాబాద్ జేఎన్‌టీయూలో శుక్రవారం నిర్వహించిన 12వ స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమనాథ్‌కు జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ కట్టా నరసింహారెడ్డి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. అనంతరం సోమనాథ్ మీడియాతో మాట్లాడుతూ.. సొంత సాంకేతిక పరిజ్ఞానంతో ప్రయోగించిన ఆదిత్య ఎల్1 విజయవంతంగా దూసుకుపోతున్నదని పేర్కొన్నారు. ఈ నెల లేదా ఫిబ్రవరి మొదటి వారంలో వాతావరణానికి సంబంధించిన ఉపగ్రహాన్ని కూడా ప్రయోగించనున్నట్టు వెల్లడించారు. గగన్‌యాన్ ప్రయోగం కోసం కూడా సన్నాహాలు కొనసాగుతున్నాయని, 2024 గగన్‌యాన్ సంవత్సరం కాబోతుందని చెప్పారు. అంతరిక్ష రంగంలో విజయాల నేపథ్యంలో ఇప్పుడు ప్రపంచమే భారత్ వైపు చూస్తున్నదని సోమ్‌నాథ్ అన్నారు. జీవితంలో అపజయాలు, ఒడిదొడుకులు సహజమని, అపజయాల నుంచే పాఠాలు నేర్చుకోవాల్సి ఉంటుందన్నారు. నేటికాలం ఆలోచనలకు అనుగుణంగా యూనివర్సిటీల్లో కూడా కొత్త కోర్సులు తీసుకురావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. జేఎన్‌టీయూకు టెక్నాలజీ సాయం అందించడంలో ఇస్రో ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. జేఎన్‌టీయూ స్నాతకోత్సవ కార్యక్రమంలో ఇస్రో చైర్మన్ సోమనాథ్‌తో కలిసి వీసీ నరసింహారెడ్డి, ప్రొఫెసర్ గోవర్ధన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మంజూర్ హుస్సేన్ ఆధ్వర్యంలో దాదాపు 88,226 మందికి పట్టాలు ప్రదానం చేశారు.

## యూపీఎస్సీ తరహాలో టీఎస్‌పీఎస్సీ

**హైదరాబాద్, జనవరి 5 (అక్షరం న్యూస్)**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) తరహాలో టీఎస్‌పీఎస్సీలో మార్పులు చేయాలనుకుంటున్నట్టు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇందుకు సహకారం అందించాలని యూపీఎస్సీ చైర్మన్‌ను కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం యూపీఎస్సీ చైర్మన్ మనోజ్‌సోని, కార్యదర్శి శశిరంజన్‌కుమార్‌తో భేటీ అయ్యారు. యూపీఎస్సీ పనితీరు, టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళనపై దాదాపు గంటన్నరపాటు చర్చించారు. యూపీఎస్సీ దాదాపు వందేండ్లుగా నిర్దిష్ట కాలపరిమితిలోనే నోటిఫికేషన్, పరీక్షలు, ఇంటర్వ్యూల నిర్వహణ, నియామక ప్రక్రియను పారదర్శకంగా చేపడుతున్నదని రేవంత్ అభినందించారు. టీఎస్‌పీఎస్సీలో అవకతవకలకు తావులేకుండా సిబ్బందిని శాశ్వత ప్రాతిపదికన నియమిస్తామని చెప్పారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌తోపాటు సభ్యులకు తాము శిక్షణ ఇస్తామని, సచివాలయ సిబ్బందికి అవగాహన తరగతులు నిర్వహిస్తామని రేవంత్‌రెడ్డికి మనోజ్‌సోని తెలిపారు.రక్షణశాఖ భూములు బదలాయించండిహైదరాబాద్‌లో రోడ్లు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణ శాఖ పరిధిలో ఉన్న భూములు కేటాయించాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు మెహిదీపట్నం రైతు బజార్ వద్ద స్కైవాక్ నిర్మిస్తున్నామని, ఇందుకోసం అకడ ఉన్న రక్షణ శాఖ భూమి 0.21 హెక్టార్లను బదిలీ చేయాలని కోరగా, మంత్రి సుముఖత వ్యక్తం చేసినట్టు చెప్పారు. రాష్ట్రంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని విన్నవించారు.

## ఈడీ అధికారులపై దాడి

వచ్చిన సీఆర్పీఎఫ్ జవాన్లపైన, అక్కడున్న మీడియాపైనా దాడి చేసి, వారి వాహనాలనూ ధ్వంసం చేశారు. పశ్చిమబెంగాల్‌లోని నార్త్ 24 పరగణాల జిల్లా సందేశ్‌ఖాలీ ప్రాంతంలో జరిగిందీ ఘటన. రేషన్ కుంభకోణానికి సంబంధించి ఈడీ అధికారులు శుక్రవారం పశ్చిమబెంగాల్ వ్యాప్తంగా 15చోట్ల ఏకకాలంలో సోదాలు చేశారు. బెంగాల్ మంత్రి జ్యోతిప్రియ మాలిక్‌కు సన్నిహిత అనుచరుడిగా పేరున్న షాజహాన్ ఇల్లు కూడా వాటిలో ఒకటి. శుక్రవారం సోదాల నిమిత్తం ఈడీ బృందం అక్కడికి చేరుకునేసరికి తాళం వేసి ఉంది. తాళం తీయడం కోసం వారు షాజహాన్‌కు, ఆయన కుటుంబసభ్యులకు పలుమార్లు ఫోన్ చేసినా ఎవరూ ఫోన్ తీయలేదు. దాదాపు గంట తర్వాత.. అధికారులు ఆ ఇంటి తాళం పగలగొట్టేందుకు సిద్ధమయ్యారు. ఆ సమయంలో షాజహాన్ అనుచరులు, స్థానికులు అక్కడికి పెద్ద ఎత్తున చేరుకుని అధికారులను ఘెరావ్ చేశారు. వారిపై దాడికి దిగారు. దీంతో అధికారులు ఆటోలు, బైకులు ఇలా ఏది దొరికితే ఆ వాహనం ఎక్కి ప్రాణాలు అరచేత పట్టుకుని ఆ ప్రదేశానికి దూరంగా వెళ్లిపోయారు. 800 నుంచి 1000 మంది లాఠీలు, రాళ్లు, ఇటుకలతో ఈ దాడిలో పాల్గొన్నారని.. తమ అధికారులు ముగ్గురికి తీవ్రగాయాలు కావడంతో వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నామని ఈడీ అధికారిక ప్రకటనలో తెలిపింది. అధికారుల మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాపలు, వారి జేబుల్లో ఉన్న డబ్బు, పర్సులను సైతం.. దాడికి పాల్పడ్డ మూక ఎత్తుకుపోయినట్టు వెల్లడించింది. ఘటనపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు పేర్కొంది.

గవర్నర్ ఆగ్రహం..

జరిగిన ఘటనపై బెంగాల్ గవర్నర్ సీవీ ఆనందబోస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని ఎన్నికల ముందు జరిగే హింసగా అభివర్ణించిన బోస్.. ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఆటవిక దాడులను ఆపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం తన ప్రాథమిక విధిని నిర్వర్తించడంలో విఫలమైతే.. రాజ్యాంగం తన పని తాను చేసుకుపోతుందన్నారు. "గవర్నర్‌గా దీనిపై తగిన చర్య తీసుకోవడానికి సంబంధించి రాజ్యంగం నాకిచ్చిన అన్ని అవకాశాలనూ పరిశీలిస్తాను" అని హెచ్చరించారు. ఘటనపై కేంద్రం జోక్యం చేసుకుని, ఎన్‌ఐఏతో దర్యాప్తు జరిపించాలని విపక్ష నేత సువేందు అధికారి అభిప్రాయపడ్డారు. ఇక.. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఈ దాడిని దురదృష్టకరంగా అభివర్ణించింది. ఈడీ తమ పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ఉద్దేశపూర్వకంగా ప్రయత్నిస్తోందని ఆరోపించింది.

పవార్ మనుమడి కంపెనీలో సోదాలు

ఎన్సీపీ చీఫ్ శరద్‌పవార్ సోదరుని మనుమడు, ఆ పార్టీ ఎమ్మెల్యే రోహిత్‌పవార్ కంపెనీలో ఈడీ శుక్రవారం సోదాలు చేసింది. బారామతి ఆగ్రో అనే కంపెనీకి ఆయన సీఈఓగా వ్యవహరిస్తున్నారు. కంపెనీకి సంబంధించి కనీసం ఆరు స్థలాల్లో సోదాలు జరిగాయి. మహారాష్ట్ర సహకార బ్యాంకు నుంచి తీసుకున్న రుణాల మళ్లింపులో మనీలాండరింగ్‌కు పాల్పడినట్టు ఈడీ రోహిత్‌పవార్‌పై కేసు నమోదు చేసింది. మహారాష్ట్ర సహకార బ్యాంకులో రూ.25వేల కోట్ల రుణాల కుంభకోణం జరిగినట్టు ఆరోపణలున్నాయి.

కాంగ్రెస్ ఎమ్మెల్యే నివాసంలో ఈడీ సోదాలు
రూ.5 కోట్ల నగదు, 5 కిలోల బరువున్న మూడు బంగారం బిస్కెట్లు స్వాధీనం
100 బాటిళ్ల విదేశీ మద్యం కూడా..

న్యూఢిల్లీ: మనీలాండరింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలపై హరియాణాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే సురేందర్ పన్వర్ నివాసంలో ఈడీ జరిపిన సోదాల్లో భారీగా నగదు, బంగారం లభ్యమైంది. సోనేపట్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయన మైనింగ్ వ్యాపారం చేస్తుంటారు. వ్యాపారంలో అక్రమ మార్గాల ద్వారా నగదు సంపాదించారంటూ 2013లో ఈడీతో పాటు, రాష్ట్ర పోలీసులు పలు కేసులు నమోదు చేశాయి. పన్వర్ ఇళ్లల్లో రూ.5 కోట్ల నగదు, 4-5 కిలోల బరువు ఉన్న మూడు బంగారం బిస్కెట్లు, అక్రమంగా తీసుకొచ్చిన విదేశీ తుపాకులు, 300 తూటాలు, 100 బాటిళ్ల విదేశీ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొంది. గురు, శుక్రవారాల్లో ఈ సోదాలు జరిగాయి. గురువారం 15-20 మంది ఈడీ అధికారులు ఆరు వాహనాల్లో ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి తనిఖీలు నిర్వహించారు.

## సంక్రాంతి పండక్కి మహిళలకు ఆర్టీసీ గుడ్‌న్యూస్

**హైదరాబాద్, జనవరి 5 (అక్షరం న్యూస్)**

సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే ప్రజలకు టీఎస్‌ఆర్టీసీ గుడ్‌న్యూస్ చెప్పింది. పండుగ సమయంలో 4,844 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. అందులో 625 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించింది. ఈ నెల 7 వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు ఈ ప్రత్యేక బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. సంక్రాంతికి ప్రత్యేక బస్సుల ఏర్పాటు, మహాలక్ష్మి పథకం అమలు, ప్రయాణికులకు కల్పించాల్సిన సౌకర్యాలపై హైదరాబాద్ బస్ భవన్‌లో టీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ సమీక్ష నిర్వహించారు.

అనంతరం సజ్జనార్ మాట్లాడుతూ.. మహాలక్ష్మీ పథకం అమలు నేపథ్యంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా సంక్రాంతికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి, తదితర ప్రాంతాల్లో ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని చెప్పారు. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం పండల్స్, షామియానాలు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీటి సదుపాయం, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి రద్దీ ప్రాంతం వద్ద ఇద్దరూ డీవీఎం ర్యాంక్ అధికారులను ఇన్‌ఛార్జులుగా నియమించామని.. రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను వారు అందుబాటులో ఉంచుతారని వివరించారు. ఈ సంక్రాంతికి ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రాంతాలకు ప్రత్యేక బస్సులను %యూ=ుజ% నడుపుతోందని, ఏపీకి షెడ్యూల్ సర్వీసులు యథావిధిగా నడుస్తాయని స్పష్టం చేశారు.సంక్రాంతికి పండుగకు బస్సు చార్జీల్లో ఎలాంటి పెంపు ఉండదని, గతంలో మాదిరిగానే సాధారణ చార్జీలతోనే ప్రత్యేక బస్సు సర్వీస్‌లను నడుపుతున్నట్లు సజ్జనార్ తెలిపారు. సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లోనూ మహిళలకు ఉచిత బస్సు సదుపాయం అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. మహిళలు విధిగా జీరో టికెట్లను తీసుకొని ప్రయాణించాలని సూచించారు.

## వేర్వేరుగా ఉప ఎన్నిక

తాజా షెడ్యూల్లో ఈసీ స్పష్టంగా పేర్కొంది. రెండింటికీ బ్యాలెట్ పేపర్లను సైతం వేర్వేరు సెట్స్ సిద్ధం చేయాలని, ఒకటి తెలుపు, మరోటి గులాబీ రంగులో ముద్రించాలని వివరించింది. పోలింగ్ స్టేషన్లనూ విడిగానే ఏర్పాటు చేయాలంది. ఓటర్ల జాబితా కూడా విడివిడిగా రూపొందించాలని నిర్దేశించింది. ఓట్ల లెక్కింపు కూడా విడివిడిగానే జరుగుతుందనీ పేర్కొంది. ఎన్నికల అధికారులు సహా అన్నీ వేర్వేరుగానే ఉండాలని నిర్దేశించింది. అభ్యర్థులు నామినేషన్లలోనే తాము పోటీ చేయాలనుకున్న పదవి (కడియం శ్రీహరి, కౌశిక్‌రెడ్డి) గురించి ప్రస్తావించాలని నిర్దేశించింది. రాష్ట్రంలో రెండు సీట్లు ఖాళీ అయితే రెండింటికీ కలిపి ఒకే నోటిఫికేషన్ జారీ చేయడం ఆనవాయితీగా ఉంది. అప్పుడు మొత్తం ఎమ్మెల్యేల సంఖ్యను ఎన్నుకోవాల్సిన సభ్యుల సంఖ్య ౦1 తో భాగించి.. వచ్చిన సంఖ్యకు ఒకటి కలుపుతారు.

అంతమంది ఎమ్మెల్యేల బలం ఉన్నవారు ఎన్నికైనట్లు ప్రకటిస్తారు. ఉదాహరణకు, 120 మంది ఎమ్మెల్యేలు ఉన్నారనుకుంటే దానిని మూడుతో భాగిస్తారు. వచ్చిన 40కి ఒకటి కలిపి 41 మంది ఎమ్మెల్యేల బలం వచ్చిన వారిని గెలిచినట్లు ప్రకటిస్తారు. ఇక, రాజీనామా చేసిన ఇద్దరు ఎమ్మెల్సీలకూ వేర్వేరు పదవీ కాలాలు ఉన్నప్పుడు మాత్రమే వేర్వేరుగా నోటిఫికేషన్లు జారీ చేసి, వేర్వేరుగా ఎన్నికలు నిర్వహిస్తారు. అప్పుడు మొత్తం ఎమ్మెల్యేలు ఆయా అభ్యర్థులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. కానీ, ఇక్కడ కడియం, కౌశిక్ రెడ్డి ఇద్దరి పదవీ కాలాలూ నవంబరు 30, 2027తో ముగుస్తున్నాయి. అయినా, ఇద్దరూ ఖాళీ చేసిన పదవులను విడివిడిగా భర్తీ చేయడానికి ఈసీ షెడ్యూలు విడుదల చేసింది. ఇప్పుడు ఒక్కో ఎమ్మెల్సీని ఎన్నుకోవడానికి మొత్తం 119 మంది ఎమ్మెల్యేలూ ఓటర్లుగా ఉంటారు. అప్పుడు మెజారిటీ ఓట్లు ఉన్నవారే గెలుస్తారు. రాష్ట్ర అసెంబ్లీలో కాంగ్రెసకే మెజారిటీ ఉంది. కనక రెండు సీట్లనూ కాంగ్రెస్ పార్టీయే గెలుచుకునే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో సీఈసీ వివరణ కోరుతూ అసెంబ్లీ కార్యాలయ వర్గాలు లేఖ రాశాయి. శనివారం కేంద్ర ఎన్నికల సంఘం అధికారులను సంప్రదిస్తామని చెప్పాయి.

యూపీలో ఏం జరిగింది?

ఉత్తరప్రదేశ్ 2023 మే 29న జరిగిన శాసనమండలి ఎన్నికల్లో రెండు క్యాజువల్ వేకెన్సీలకు పోలింగ్ జరిగింది. ఆ రెండు పదవుల టర్మ్‌లు వేర్వేరుగా ఉన్నాయి. ఖాళీ చేసిన రెండు స్థానాల్లో ఒక దానికి 2027 జనవరి 30 వరకు పదవీకాలం ఉండగా, రెండో దానికి 2028 జూలై 6 వరకు పదవీకాలం ఉంది. సభ్యుడి మరణం లేదా రాజీనామా కారణం ఏర్పడిన క్యాజువల్ వెకెన్సీ కావడంతో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు రెండింటికీ వేర్వేరుగా ఎన్నికలు జరిపారు. 396 మంది ఎమ్మెల్యేలు రెండు సీట్లకు వేర్వేరుగా ఓట్లేయగా రెండింటినీ బీజేపీ సునాయాసంగా గెలుచుకుంది. ఆ పార్టీ అభ్యర్థులిద్దరూ మానవేంద్రసింగ్, పదమ్‌సింగ్ చౌదరి చెరో 164 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

# కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు సిఅండ్ఎండి అంగీకారం

**రిటైర్డ్ కార్మికులకు 11వ వేజ్ బోర్డు ఏరియర్స్, లాభాల్లో వాటా,దీపావళి బోనస్ త్వరలో చెల్లించేందుకు యాజమాన్యం అంగీకారం. సింగరేణి లో ఏఐటియుసి ఎన్నికల మేనిఫెస్టో అమలు కు కృషి చేస్తాం. గుర్తింపు సంఘం ఏఐటీయుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య.**




**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 5/అక్షరం న్యూస్:**
సింగరేణి లో గుర్తింపు సంఘం గా ఏఐటియుసి విజయం సాధించిన తర్వాత నూతన సి అండ్ ఎం డి గా అదనపు బాధ్యతలు చేపట్టిన బలరాం నాయక్ ను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి నాయకత్వం సింగరేణి భవన్ లో కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు.శుక్రవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి రెండు రోజుల పాటు సింగరేణి సి అండ్ ఎం డి బలరాం నాయక్ ను కలిసి సింగరేణి లో కార్మికులు మరియు కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని అయన దృష్టికి తీసికెళ్ళి పరిష్కారం చేయాలని కోరడం జరిగిందని ఆయన అన్నారు. ముఖ్యంగా సింగరేణి లో స్వంత ఇంటి పథకం అమలు చేయాలని, ఇన్కమ్ టాక్స్ సమస్యను పరిష్కరించాలని, అదేవిధంగా సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల కు సంబంధించిన సమస్యలను, గత ఏడాది జరిగిన మూడు రోజుల సమ్మె సందర్భంగా అంగీకరించిన జి.ఓ.నెంబర్ 22 ను అమలు చేయాలని కోరడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా సింగరేణి లో గత కొన్ని నెలల క్రితం రిటైర్డ్ ఐన కార్మికులకు పదకొండవ వేజ్ బోర్డు ఏరియర్స్ చెల్లింపు, లాభాల్లో వాటా, దీపావళి బోనస్ త్వరగా చెల్లించాలని కోరడం జరిగిందని ఆయన తెలిపారు. వీటన్నింటినీ పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని సి అండ్ ఎం డి అంగీకరించారని తెలిపారు.గుర్తింపు సంఘం సర్టిఫికెట్ రాగానే చట్టపరంగా జరగవలసిన స్ట్రక్చర్, జేసిసి సమావేశాలు ఏర్పాటు చేసిన తర్వాత అందులో ఏఐటియుసి ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టో లో పేర్కొన్న అంశాలపై యాజమాన్యం తో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లా గౌడ్, కే.వీరభద్రం, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు రంగు శ్రీనివాస్, మాదన మహేష్, గౌతం గోవర్ధన్ తో పాటు ఆఫీసు బేరర్స్,పిట్ కార్యదర్శులు,ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల కోసం సి అండ్ ఎండికి ఏఐటియుసి వినతి పత్రం

- కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలి
- ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వి.సీతారామయ్య



**మంచిర్యాలబ్యూరో,జనవరి5,(అక్షరం న్యూస్):**
సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సమస్యలపై శుక్రవారం సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ను కలిసి కార్మికుల గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు.ఆ సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వి.సీతారామయ్య మాట్లాడుతూ..కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణిలో హైపర్ కమిటీ వేతనాలను అమలు చేయాలని లేదా జీవో నెంబర్ 22ను వెంటనే అమలు చేయాలన్నారు.సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులకు ఈఎస్ఐ ఆసుపత్రులలో వైద్య సౌకర్యం అందించాలని గతంలో జరిగిన అగ్రిమెంట్ ప్రకారం బోనస్ పెంచాలని ఆ కాంట్రాక్ట్ కార్మికులకు చట్టబద్ధమైన లీవులు-పండుగ సెలవులు కల్పించాలన్నారు.దానిపై సింగరేణి సి అండ్ ఎండి సానుకూలంగా స్పందించారు.దాంతో సీ అండ్ ఎండి మాట్లాడుతూ..ఆ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని ప్రకటించారు.ఆ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.వీరభద్రయ్య,సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అక్బర్ అలీ,రామగుండం రీజియన్ కార్యదర్శి బుర్ర తిరుపతి,బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్,కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి క్రిస్టోఫర్,ఇల్లందు రీజియన్ కార్యదర్శి శంకర్,నాయకులు ఎర్రగాని కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## అభయ హస్తం సద్వినియోగం చేసుకోండి

**అక్రమాలకు తావులేదు: మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్**



**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్ /జనవరి 5 అక్షరం న్యూస్/**
పట్టణంలోని 20,21వ డివిజన్లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో అభయ హస్తం పథకాని అర్హులందరు సద్వినియగం చేసుకోవాలని నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ అన్నారు.నర్సంపేట పట్టణంలో 20,21, డివిజన్ లలో ప్రజాపాలన కార్యక్రమంలో మునిసిపాలిటీ కనిషనర్, ప్రజాపాలన అధికారులు ఎంఈఓ రత్నమాల,ఏ.ఓ .టీ .కృష్ణకుమార్ తో కలిసి పాల్గొని అభయ హస్తం దరఖాస్తులను స్వీకరించారు అనంతరం వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ పథకాల అమలులో అక్రమాలకు తావులేదని, ప్రజలు ఆందోళన చెందవద్దని రేపటి వరకు ప్రజలకు అప్లికేషన్ అవకాశం ఉందని ఇది ఆరంభం మాత్రమేనని ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ఇలాంటి ప్రజాపాలన కార్యక్రమాలు కొనసాగుతాయని దరఖాస్తు చేసుకొని వారు మళ్లీ మళ్లీ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందని ఆధార్ కార్డులో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ అని అభ్యంతరం ఏమీ ఉండదని దానికోసం మీసేవ సెంటర్ల వద్ద ఆధార్ సెంటర్ ల వద్ద గుమ్మి కూడాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు వస్తాయని నర్సంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాధవ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు పథకాలు అందుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్పీలు మున్సిపాలిటీ అధికారులు, మాజీ వార్డు మెంబర్ గాజుల రమేష్, 21వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దండెం రతన్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్ పట్టణ కార్యదర్శి కొంగీస మదన్, నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ ,సాయి పటేల్ ,ఉత్తంకుమార్, జిజుల కార్తిక్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి తాసిల్దార్



**ఓదెల/ పెద్దపల్లి జనవరి 05(అక్షరం న్యూస్)**
ఓదెల మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయాస్తం 6 గ్యారంటీ లపై ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక తాసిల్దార్ బి యాకన్న హాజరై స్వీకరించారు ఈ సందర్భంగా తాసిల్దార్ బి యాకన్న మాట్లాడుతూ ఈనెల 6 వరకు ప్రజా పాలన కార్యక్రమం నిర్వహిస్తామని ఎవరైనా దరఖాస్తు చేసుకొని వారు ఉంటే సంబంధిత కార్యదర్శి గాని మండల కార్యాలయం గాని వచ్చి ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓదెలు ఆర్ ఐ రాజేందర్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు

## నేత్రదాతకు సంస్మరణ సభ



**ఓదెల/పెద్దపల్లి జనవరి.05(అక్షరం న్యూస్)**
ఇటీవల అనారోగ్యంతో మృతి వాత పడ్డ ఓదెల గ్రామానికి చెందిన ఇందుర్తి రాజేశం జన.జనహితం కోసం తన నేత్రాలను దానం దానం చేశారు తాను మృతి చెంది అందులకు సూపును ప్రసాదించిన నేత్రదాతకు 11వ రోజు సందర్భంగా తన నివాసంలో సదా ఆశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ భీష్మాచారి నేత్ర శరీర దానంపై అవగాహన కల్పించడం జరిగింది. నేత్రదాత కుటుంబ సభ్యులకు పౌండేషన్ జ్ఞాపకను అందజేశారు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య లక్ష్మి, సహకరించిన ఇందుర్తి రాజయ్య,.కుమారస్వామి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు నేత్రావ శరీర దానంపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సదా ఆశయ ఫౌండేషన్ ఓదెల సభ్యులు కె.వెంకటేశ్వర్లు, డాక్టర్ వేణు, డాక్టర్ వెంకటేశం, సంతోష్, మల్లేశం, సారంగం లయన్స్ క్లబ్ అధ్యక్షులు తానిపర్తి విజయలక్ష్మి బంక కళావతి,కోశాధికారి మనీషా అగర్వాల్, పాల్గొన్నారు పాల్గొన్నారు

## శ్రీరామ సంకీర్తనలతో శోభయాత్ర నిర్వహిస్తున్న అశోక్ నగర్ గ్రామస్తులు

**రామనామ జపంతో మారు మ్రోగిన కోదండ రామాలయం**





**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/జనవరి 5 అక్షరం న్యూస్/**
మండలం లోని అశోక్ నగర్ గ్రామంలో శ్రీరామ సంకీర్తనల జపంతో భక్తుల కోలాహలం తో శ్రీరామ అక్షత శోభాయాత్ర శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. అయోధ్య రామ మందిరం తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామానికి వచ్చిన సీతారాములోరి అక్ష%శీ%తలను. గ్రామంలో ఇంటింటికి భక్తులు వితరణ చేశారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లిన అక్షతలకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలకడంతో పాటు జల ఆరగింపు చేశారు.రామనామ సంకీర్తనలు ఆంజనేయ స్వామి దండకాలతో. అశోక్ నగర్ గ్రామం భజన పారవశం తో మారుమోగింది .ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ జినుకల సురేష్, అశోక్ నగర్ గ్రామ మాజీ సర్పంచ్ ముంజల సాయిలు ,దేవాలయ కమిటీ మెంబర్లు దుర్గం భద్రయ్య చల్ల వెంకట్రెడ్డి, నాయని కృష్ణారెడ్డి, గుడిపూడి రాధాకృష్ణ, కొట్టెం నరసయ్య, ముచ్చ శ్రీనివాస్, మహిళలు, భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## సైబర్ నేరాల పై అవగాహన సదస్సు





**సూర్యాపేట/సూర్యాపేట/జనవరి 05(అక్షరం న్యూస్):-**
సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపీఎస్ ఆదేశాల మేరకు మరియు అడిషనల్ ఎస్పీ మేక నాగేశ్వరరావు సూర్యాపేట డి.ఎస్.పి పరికే నాగభూషణం సీఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ సీఐ రవి సూర్యాపేట పట్టణ ఎస్సై రవీందర్ సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలు, సోషల్ మీడియా,డ్రగ్స్ మత్తు మందులు, గంజాయి నిషేధం, పైన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలు మరియు పిల్లల భద్రత గురించి, పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.పోలీస్ కళాబృందం చేత సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాల గురించి, టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి,సెల్ ఫోన్ వలన కలిగే అనర్థాల గురించి, షీ టీమ్స్, మహిళల భద్రత, పిల్లల పైన సోషల్ మీడియా ప్రభావం మరియు విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆట, పాటల ద్వారా విద్యార్థిని, విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూర్యాపేట సైబర్ క్రైమ్ సీఐ రవి సూర్యపేట పట్టణ ఎస్సై రవీందర్ షీ టీమ్స్ ఏఎస్ఐ పాండు నాయక్ హెడ్ కానిస్టేబుల్ ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాల్ల యాదయ్య , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, చారి,నాగార్జున,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## పారుపల్లి పాఠశాలకు లయన్స్ క్లబ్ మెగా సౌండ్ సిస్టం విరాళం

**ఆ క్లబ్ సేవలను ప్రశంసిస్తూ ధన్యవాదములు**



**మంచిర్యాలబ్యూరో,జనవరి5,(అక్షరం న్యూస్) :**
జిల్లాలోని కోటపల్లి మండలంలో గల పారిపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుండేటి యోగేశ్వర్ విన్నపం మేరకు లైన్స్ క్లబ్ ఆఫ్ గరిమిళ్ళ శాఖ మంచిర్యాల బృందం 25 వేలు విలువచేసే అహుజా మెగా సౌండ్ సిస్టం విరాళంగా అందించారు.ఆ క్రమంలో చూస్తే..పాఠశాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ మోదుంపురం వెంకటేశ్వర్ మాట్లాడుతూ..లయన్స్ క్లబ్ చే నిర్వహించే అనేక సామాజిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థుల్లో చాలవిదాలుగా నైపుణ్యాలు,మాట్లాడే కళ నేర్పించడానికి,విద్యా విషయక,అధికారిక కార్యక్రమాలు నిర్వహించడానికి ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో సంబంధిత పాఠశాల హెచ్.ఎం కోరగానే ఆ సౌండ్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.దాంతో పాఠశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అటుపిమ్మట పాఠశాల హెచ్.ఎం యోగేశ్వర్ మాట్లాడుతూ..విద్యాభివృద్ధికి పాఠశాల కొరకు విలువైన మెగా సౌండ్ సిస్టమ్ అందించిన లయన్స్ క్లబ్ అధ్యక్షుడు,బాల్య.మిత్రుడు ఎం.వెంకటేశ్వర్,సభ్యుల సేవలను ప్రశంసిస్తూ ధన్యవాదాలు తెలిపారు.ఆ తరుణంలో లయన్స్ క్లబ్ సభ్యులకు పాఠశాల తరుపున శాలువా,పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానం చేశారు.తథానంతరం పాఠశాల అబివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నా హెచ్.ఎం యోగేశ్వర్ కృషిని అభినందిస్తూ లయన్స్ .క్లబ్ సభ్యులు ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు.ఆకార్యక్రమంలో క్లబ్ జోనల్ చైర్మన్ సద్దనపు రాంచెందర్,డిట్రిక్ చైర్మన్ రామోజు రమేష్ బాబు,పూరెళ్ళ సతీష్,ఉపాధ్యాయులు పొగాకు వెంకటేశ్వర్,పావని,బిక్కు,సతీశ్ కుమార్,వాని శ్రీ,సంతోష్,విద్యార్థులు,తల్లిదండ్రులు.పాల్గొన్నారు.



## వికారాబాద్ టు హైదరాబాద్ నూతన ఎక్స్ ప్రెస్ బస్సును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్



**వికారాబాద్, జనవరి 05,( అక్షరం న్యూస్)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో.. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సారధ్యంలో వికారాబాద్ ను మరింత అభివృద్ధి చేసుకుందామని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు ఈరోజు వికారాబాద్ ఆర్టీసీ బస్సు డిపోలో వికారాబాద్ నుంచి హైదరాబాద్ కు నడపనున్న నూతన ఎక్స్ ప్రెస్ బస్సు ను చైర్ పర్సన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది.
ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ వికారాబాద్ ఆర్టీసీ డిపోలో 65 బస్సులు ఉండగా అందులో 64 బస్సులు ఆర్డినరీ బస్సులు కాగా.. కేవలం ఒకే ఎక్స్ ప్రెస్ బస్సు మాత్రమే ఉందని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లడంతో.. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చొరవతో ఈరోజు నూతన ఎక్స్ ప్రెస్ బస్సును ప్రారంభించడం జరిగిందని, భవిష్యత్తులో మరిన్ని నూతన బస్సులను ప్రారంభించుకుందామని చైర్ పర్సన్ మంజుల రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, ఫ్లోర్ లీడర్ అర్థ సుధాకర్ రెడ్డి, డిపో మేనేజర్ భక్షి నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిషన్ నాయక్, విశ్వనాథం సత్యనారాయణ, రత్నారెడ్డి, వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పాల్వంచ పట్టణ రూపు రేఖలు మార్చి చూపిస్తా"


- కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని రకాల అభివృద్ధి చేయడమే నా ధ్యేయం....
- పేదలకు గ్యారెంటీ పథకాలు అందించి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలి
- అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన విషయంలో అధికారులు అలసత్వం వహిస్తే సహించను ఎమ్మెల్యే : కూనంనేని



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జనవరి.05/ అక్షరం న్యూస్**

పేదలకు గ్యారెంటీ పథకాలు అందించి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అధికారులకు సూచించారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని సీతారామపట్నంలో జరిగిన ప్రజాపాలన వార్డ్ సభకు అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అమలుచేస్తున్న మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలతో పేదల స్థితిగతులు మారతాయని అన్నారు. పథకాల అమలులో ఎలాంటి పైరవీలకు తావుండబోదని, ప్రజలు నేరుగా అధికారులను సంప్రదించి తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలన్నారు. నియోజవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే నా ధ్యేయమని, ప్రత్యేకంగా పాల్వంచ పట్టణ రూపు రేఖలు మార్చి చూపిస్తానని అన్నారు. అభివృద్ధి పనులు, వార్డులలో మౌలిక వసతుల కల్పన విషయంలో అధికారులు సిబ్బంది అలసత్వం వహిస్తే సహించబోనని, అంకితభావంతో అధికారులందరూ పనిచేయాలని అన్నారు. స్వీకరించిన దరఖాస్తులపై త్వరితగతిన విచారణ పూర్తిచేసి పథకాలు అమలు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్వామి, మున్సిపల్ డిఈ, ఏఈ, సానిటరీ ఇన్స్పెక్టర్, టౌన్ ఎస్సైలు బాణాల రాము, రాఘవయ్య, కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె.ఆ సాబీర్ పాష, నాయకులు అడుసుమల్లి సాయిబాబు, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, గుండాల నాగరాజు, అన్నారపు వెంకటేశ్వర్లు, వైయస్ గిరి, ఎస్.కె. పాషా, టిడిపి నాయకులు బూరుగుపల్లి ప్రసాద్, మేదరమెట్ల నారాయణ, కాంగ్రెస్ నాయకులు బట్టు మురళి, మైనార్టీ నాయకులు రషీద్, మరియు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంను కలిసిన ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డు గ్రహీత



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 5 (అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు గ్రామంలో శుక్రవారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఫ్లోరెన్స్ నైటింగేల్ హెల్త్ అవార్డు గ్రహీత మహమ్మద్ శుక్రా కలిసారు. గ్రామంలో పర్యటించిన మంత్రితో శుక్రా మాట్లాడారు. ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మల్లారం ఉప ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నానని, 2021లో ఫ్లోరెన్స్ నైటింగేల్ హెల్త్ అవార్డు అందుకున్నట్లు మంత్రికి వివరించారు. వైద్య శాఖలో నర్స్ గా ఉత్తమ సేవలు అందించినందుకు కేంద్ర ప్రభుత్వం అవార్డు ప్రకటించగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా అవార్డు స్వీకరించినట్లు తెలిపారు. కాగా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు సమావేశం ఏర్పాటు చేస్తామని, కోవిడ్ కారణంగా చేయలేదని అన్నారు. మంత్రి స్పందిస్తూ మే 12న ఫ్లోరెన్స్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి వద్దకు తీసుకువెళ్తానని శుక్రా తో అన్నారు.

## మంత్రి పలకరించి..ప్రజలతో ముచ్చటించి..

### మార్నింగ్ వాక్ లో మంత్రి పొన్నం





**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 5 (అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు గ్రామంలో రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం పర్యటించారు. గురువారం మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి జాతర బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ములుకనూరు సహకార పరపతి సంఘంలో బస చేశారు. ఉదయం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నుండి బస్టాండ్ వరకు నడుచుకుంటూ వెళ్లి ప్రజలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా స్థానిక మాడల్ పాఠశాల బాలికల హాస్టల్ సిబ్బంది వార్డెన్ మాడుగుల చంద్రకళతో పాటు వంట సిబ్బంది తాళ్లపల్లి రమ, సాతూరి అపర్ణ, వెంకటలక్ష్మి, వాచ్ ఉమెన్ చేరాల రాధ తమకు నాలుగు నెలలుగా వేతనాలు అందలేదని మంత్రికి విన్నవించారు. మండలంలో చేయవలసిన అభివృద్ధి వివరాలతో కొంతమంది స్థానికులు అభివృద్ధి ప్రణాళిక పేరుతో లేఖ అందించారు. పారిశుద్ధ్య పనులు చేస్తున్న కార్మికులు, ఆటో స్టాండ్ వద్ద ఆటో డ్రైవర్ల ను కలిసి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులను ఆప్యాయంగా పలకరించారు. అంబేద్కర్ కూడలి చేరుకున్న మంత్రి ఓ టిఫిన్ సెంటర్ లో కార్యకర్తలు, నాయకులతో కలిసి అల్పాహారం చేసారు. అనంతరం అక్కడి నుండి ఎల్కతుర్తి మండల కేంద్రంలో జరగనున్న ముఖ్యకార్యకర్తల సమావేశానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి, వొడితెల ప్రణవ్ బాబు, నాయకులు కొలుగూరి రాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య, సర్పంచ్ మాడుగుల కొమురయ్య, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, మంగ రాంచంద్రం, ఆదరి రవి, మాడుగుల గోపి, ఒద్దుల సంపత్, పొన్నాల మురళి, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, డా. ఎదులాపురం తిరుపతి, గజ్జెల సురేష్, నరేందర్, పచ్చునూరి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగిన పోలీస్, ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్.

క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
విజేతగా నిలిచిన జిల్లా పోలీస్ టీం





**రాజన్న సిరిసిల్ల బ్యూరో/జనవరి-05(అక్షరం న్యూస్)**

రాజన్న సిరిసిల్లజిల్లా పోలీస్ టీం వర్సెస్ ప్రెస్ టీం ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ శుక్రవారం ఉత్సాహంగా సాగింది జిల్లా కేంద్రం లోని స్థానిక కళాశాల మైదానంలో పోలీస్ వర్సెస్ ప్రెస్ మధ్య నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ్ ప్రారంభించారు.టాస్ గెలిచిన ప్రెస్ జట్టు మొదటగా బ్యాటింగ్ చేపట్టారు. మొదట బ్యాటింగ్ చేసిన ప్రెస్ జట్టు నిర్ణీత 12 ఓవర్లకు 10 వికెట్స్ కోల్పోయి 83 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన పోలీస్ జట్టు నిర్ణీత 11 ఓవర్లలో 7 వికెట్స్ ను కోల్పోయి 84 పరుగులు చేయడం తో పోలీస్ జట్టు 04 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. క్రికెట్ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ప్రెస్ జట్టు నుండి కిరణ్ కి అందుకున్నారు.. అనంతరం ఇరు జట్ల సభ్యులకు జిల్లా ఎస్పీ గారు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని నిత్యం బిజీగా ఉండే పోలీసులు, జర్నలిస్టులు కొంత సేపు ఆహ్లాదకరంగా గడిపారు అని అన్నారు. ప్రెస్, పోలీసుల మధ్య మంచి కోఆర్డినేషన్ ఉండడానికి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగిందని. ప్రతి సంవత్సరం ఒక సారి ఈ విధంగా క్రికెట్ మ్యాచ్ కండెక్ట్ చేయడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఆటవిడుపు తో పాటు మంచి టీమ్ స్పిరిట్ వస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు,ఆర్.ఐ లు,సి.ఐ లు,ఎస్.ఐ లు పాత్రికేయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాపారంలో పోటీ స్నేహపూర్వకంగా సాగాలి"

### వస్త్ర వ్యాపారంలో ఖ్యాతిగడించిన రాంరాజ్ సంస్థ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి జిల్లా /చుంచుపల్లి/ జనవరి.05/ అక్షరం న్యూస్**

ఏజెన్సీ ప్రాంతాలకు కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో కార్పొరేట్ స్థాయి వ్యాపార సంస్థలు స్థాపించడం అభినందనీయమని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్ కాలనిలో నూతనంగా ఏర్పాటు చేసిన రాంరాజ్ కాటన్ షాపింగ్ మాల్ ను శుక్రవారం కూనంనేని ప్రారంభించి మాట్లాడారు. వ్యాపారుల మధ్య పోటీ స్నేహపూర్వకంగా ఉండాలన్నారు. సరైన రీతిలో వ్యాపారాలు నిర్వహించి వినియోగ దారుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. కార్పొరేట్ స్థాయిలోని వ్యాపారాలను స్వాగతిస్తున్నామని, వ్యాపారాభివృద్ధితోనే ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని, పట్టణ, పరిసర ప్రాంతాలు అభివృద్ధి సాధిస్తాయని పేర్కొన్నారు. రాంరాజ్ సంస్థ ప్రపంచ ప్రఖ్యాతిగడించిన సంస్థ అని, ఈ సంస్థను కొత్తగూడెంలో నెలకొల్పడం అభినందనీయమని అన్నారు. మాల్ ప్రారంభం సందర్భంగా రామ్ రాజ్ కాటన్ యజమానులు కూనంనేనిని శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, నాయకులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు వాసిరెడ్డి మురళి, గనిగళ్ల వీరాస్వామి, బానోత్ గోవిందు, యాంద్ర మహేష్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సోమారపు లావణ్య అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ రాముని రథం ని మంగళ హారతులతో. మహాకలష శోభాయాత్ర.



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ జనవరి 5/ అక్షరం న్యూస్**

శుక్రవారం స్థానిక సోమారపు లావణ్య అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం లూర్దు నగర్ సెంటర్ నుండి శ్రీ రాముని రథం ని మంగళ హరతులతో ఎదురుకొని గౌతమి నగర్ హనుమాన్ దేవాలయం వరకు మహిళల కోలాటం తో "మహాకలష శోభాయాత్ర" నిర్వహించడం జరిగింది దానిలో భాగంగా తదుపరి హనుమాన్ దేవాలయం వేదపండితులు మురళీధర్ శర్మ కళశ పూజ నిర్వహించి ఆశీర్వాదం అందించారు. దైవ సంకల్పం వలన అయోధ్య లో రామాలయం మన కళ్ళ ముందే నిర్మాణం జరుగుతుంది. దేశం అంతా పండగ చేసుకోవాల్సిన విషయం. కావున బాల రాముడి దగ్గర పూజ చేసిన అక్షింతలు దేశం లో ప్రతి ఇంటికి చెరవేయాలి అని శ్రీ రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారు సంకల్పించి దేశం అంతా ప్రతి ఇంటికి అక్షింతల వితరణ కార్యక్రమం చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఈసంపెల్లి వెంకన్న,వేపూరి రాములు గౌడ్, గోటికారి శ్రీనివాస్, సత్యనారాయణ కె.వి రావ్,అజయ్, శివరాం, సతీష్, రామ్ మోహన్, అన్వేష్,రాజేందర్, రాజ్ కుమార్,శ్రవణ్, శివ, సుదీర్, సతీష్, సంపత్ హిందూ బంధువులు స్థానికులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి దరఖాస్తును అధికారులు సమగ్రంగా పరిశీలన చేయాలి డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల



**భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ జనవరి.05/అక్షరం న్యూస్**

ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామా సభలలో ప్రజలు ఇచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు సమగ్రంగా పరిశీలన చేయాలనీ డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పాల్వంచ మండల పరిధిలోని తొగ్గూడెం, లక్ష్మీదేవిపల్లి గ్రామాలలో జరిగిన ప్రజాపాలన గ్రామసదస్సులను కొత్వాల సందర్శించారు. ప్రజల నుండి వచ్చిన 6 గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అధికారులు అభయహస్తం, 6 గ్యారంటీ పథకాలను ప్రజలందరికి వివరించాలని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయం చేయడానికి కృషి చేస్తోందని కొత్వాల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగరాజు, ఎంపిడిఓ అప్పారావు, సర్పంచ్ లు బాదావత్ శాంతి, భూక్యా విజయ్, ఉప సర్పంచ్ శేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, బత్తుల వెంకటేశ్వర్లు, బద్ది కిషోర్, బాలినేని నాగేశ్వరరావు, భట్టు మురళి, గిరి ప్రసాద్, హెచ్. మధు, గండు భరత్, ప్రవీణ్, రామ్మూర్తి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


## అభయహస్తం దరఖాస్తులను 17 లోపల ఆన్లైన్ లో నమోదు

కంప్యూటర్ ప్రక్రియ ప్రారంభమైంది.
డేటా ఎంట్రీ ఆఫీసర్ అశోక్ కుమార్.
కమిషనర్ నాగేశ్వర్.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 5/అక్షరం న్యూస్:**


వార్డు సభల్లో స్వీకరించిన అభయ హస్తం ధరఖాస్తుల ను ఈ నెల 17 వ తేదీ లోగా ఆన్ లైన్ లో నమోదు చేయడం పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో రామగుండం నగర పాలక సంస్థ లో శుక్రవారం నుండి కంప్యూటరీకరణ ప్రక్రియ ప్రారంభమైంది.డేటా ఎంట్రీ స్పెషల్ ఆఫీసర్ అశోక్ కుమార్ , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ నాగేశ్వర్ డేటా ఎంట్రీ జరుగుతున్న తీరును పర్యవేక్షించారు.గత నెల 28 వ తేదీన వార్డు సభలు ప్రారంభం కాగా శుక్రవారంతో ముగిశాయి.వార్డు సభ ల్లో ధరఖాస్తులు సమర్పించలేక పోయిన వారి నుండి రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో స్వీకరిస్తున్నారు.ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం జనవరి 6 ఆఖరు తేదీ కావడంతో ధరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కూడా శనివారంతో ముగియనుంది.కాగా శుక్రవారం 4,38,49,50 డివిజన్లలో వార్డు సభలు నిర్వహించారు.ఈ డివిజన్ ల నుండి దాదాపు 3500 ధరఖాస్తులు వచ్చాయి. వార్డు సభల ప్రారంభం నుండి శుక్రవారం వరకు సుమారు 43 వేలకు పైగా ధరఖాస్తులు వచ్చినట్లు అంచనా.




## ముఖ్యమంత్రి ఓఎస్డిని కలిసిన జడ్పిటిసి

**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 5 (అక్షరం న్యూస్):**

ముఖ్యమంత్రి ఓఎస్డీ (ఆన్ స్పెషల్ డ్యూటీ)గా నియమితులైన వేముల శ్రీనివాసులును భీమదేవరపల్లి మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసారు. మండలంలోని ములుకనూరు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న సహ విద్యార్థి, స్థానిక జడ్పిటిసి వంగ రవితో పాటు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మార్పాటి మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ మండల సురేందర్, దార్న శ్రీనివాస్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. తమతో చదువుకున్న శ్రీనివాసులు ఉన్నత స్థాయికి ఎదగడంపై హర్షం వ్యక్తం చేసారు.



## ప్రజాపాలన దరఖాస్తుల సర్వే లో ఏ ఒక్క కుటుంబానికి అన్యాయం చేయవద్దు"

### కొత్తగూడెం నియోజకవర్గంలో పండుగలా ప్రజాపాలన గ్రామ, వార్డు సభలు పేదలకు గ్యారెంటీ పథకాలు అందించి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.05/అక్షరం న్యూస్:**

పండుగ వాతావరణంలో ప్రజాపాలన గ్రామ, వార్డు సభలు జరుగుతున్నాయని, ఈ సభల్లో గ్యారెంటీ పథకాల కోసం దరఖాస్తు చేసుకుంటున్న ప్రజల నమ్మకానికి అనుగుణంగా పథకాలు అందజేస్తామని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామ సభలు శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని వివిధ మున్సిపల్ పంజాబ్ గడ్డ 8వ వార్డు, చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్ గ్రామపంచాయతీలో జరిగిన సభల్లో అయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తుందనే నమ్మకంతోనే ప్రజలు అధికారం అందించారని, ఆ నమ్మకానికి అనుగుణంగా ప్రజల నుంచి సేకరించిన దరఖాస్తులను త్వరితగతిన డేటాబేసులో పొందుపర్చి సర్వేను పూర్తి చేయాలనీ కోరారు. ఏ ఒక్క కుటుంబానికి అన్యాయం చేయవద్దని, ప్రతి దరఖాస్తుపై ప్రత్యేక దృష్టి సారించి పథకం అందేలా చొరవ తీసుకోవాలని కోరారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేసేవిధంగా అధికార యంత్రంగానికి సహకారం అందించాలని కోరారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే సాబీర్ పాషా, గ్రామసభల ప్రత్యేక అధికారి సులోచన, ఎమ్మార్వో కృష్ణ, ఎంపిడివో సత్యనారాయణ, చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రఘు, సర్పంచ్ బానోత్ గోవిందు, 8వ వార్డు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య, ఈవో బాబురావు, సిఐ పెద్దన్నకుమార్, ఎస్సై ప్రవీణ్, గ్రామా పెద్దలు వాసిరెడ్డి మురళి, కృష్ణ, కాళిదాసు, కౌన్సిలర్లు ధర్మరాజు, భూక్యా శ్రీను, శ్రీనివాస్, యాంద్ర మహేష్, రంగారావు, పాటిమోహన్, దేవదాసు, హరినాథ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్నం భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కు వినతి**

పెద్దపల్లి ప్రతినిధి జనవరి 5 అక్షరం న్యూస్

తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ పెద్దపెల్లి జిల్లా మధ్యాహ్న భోజన కార్మికులు పెండింగ్ వేతనాలు గౌరవ వేతనం బ్రేక్ ఫాస్ట్ సంబంధించిన బిల్లు వేతనం గత నాలుగు నెలలుగా చెల్లించనందున జిల్లా కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ప్రభుత్వం బిల్లులు చెల్లించనప్పటికీ మధ్యాహ్న భోజన కార్మికులకు అధికారుల నుండి అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు మార్కెట్లో గుడ్డు రేటు ఏడు రూపాయలు ఉంటే ప్రభుత్వం ఐదు రూపాయలు మాత్రమే చెల్లిస్తుంది కోడిగుడ్లను అందించలేమని గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వానికి అధికారులకు తెలిపినప్పటికీ ప్రభుత్వం గానీ అధికారులు కానీ పట్టించుకోకుండా మధ్యాహ్నం భోజన కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఇచ్చే 3,000 గౌరవించడంతో ఉదయం బ్రేక్ ఫాస్ట్ రాగి జావా కోడిగుడ్లు మధ్యాహ్నం భోజనం నిర్వహించాలంటే మధ్యాహ్న భోజన కార్మికులను ఫుల్ టైమర్ గా గుర్తించి సమాన పనికి సమాన వేతనం ఇచ్చి ప్రభుత్వమే నిత్యవసర వస్తువులను గ్యాస్ ను వంట పాత్రలను ఇవ్వాలి ఈనెల 10వ తారీకు లోపు మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించిన బిల్లులు మొత్తం చెల్లించని యెడల జనవరి 15వ తేదీ నుండి జిల్లావ్యాప్తంగా మధ్యాహ్న భోజనం నిలిపివేస్తామని ప్రభుత్వానికి తెలుపుతున్నాం.



ఇట్లు

మధ్యాహ్న భోజన యూనియన్ పెద్దపెల్లి జిల్లా కమిటీ

1 మధ్యాహ్న భోజన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్2 తోడేటి లావణ్య 3 మేకల యశోద 4 పిడుగు రమాదేవి5 ఏ పద్మ6 నూనెటి రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ధృఢత్వంతో మంచి ఫలితాలు సాధ్యం

- **స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ**

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -05 అక్షరం న్యూస్

మనిషి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి మానసిక ధృఢత్వం చాలా కీలకమని, మానసిక ధృఢత్వంతో ఉన్న అవరోధాలను అధిగమించి చేసే పనులలో మంచి ఫలితాలు సాధించవచ్చని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ అన్నారు. లూయిస్ బ్రెయిలీ 215వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం సఖీ వన్ స్టాప్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన వేడుకలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ పాల్గోన్నారు. లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి అదనపు కలెక్టర్ పూలమాలలు వేసి నివాళు లర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ,లి మనం మానసికంగా ధైర్యంగా ఉంటూ జీవితంలో లక్ష్యం ఏర్పాటు చేసుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలని, ఇతరులకు సైతం దివ్యాంగులు మార్గనిర్దేశం చేసే స్థాయికి ఎదగాలని అన్నారు.

మనలో ఉన్న లోపాలను కాకుండా మనలో ఉన్న నైపుణ్యాలను గుర్తించి వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ అద్భుత విజయాలను సాధించాలని అదనపు కలెక్టర్ సూచించారు. దివ్యాంగుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తుందని, వాటిని పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలని పిలుపునిచ్చారు. అంధుల సమస్యలను జిల్లా స్థాయిలో పరిష్కరించ దానికి తమ వంతు కృషి చేస్తామని,మిగిలిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి నివేదిస్తామని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. లిజిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, పెద్దపల్లి జిల్లా అంధుల సంఘం అధ్యక్షులు జి.సత్యనారాయణలి మాట్లాడారు.




అంధుల విద్యాభ్యాసం కోసం సులువుగా ఉండే విధంగా లిపిని రూపొందించి, వారి జీవితాలలో వెలుగును నింపిన నిరంతర పరిశోధకుడు లూయిస్ బ్రెయిలీ అని, 1809వ సంవత్సరంలో జనవరి 4వ తేదీ జన్మించారని, ఆయన 6 చుక్కలతో కొత్త లిపి రుపొందించారని అన్నారు .చుక్కల ద్వారా అక్షరమాలలోని ప్రతి అక్షరాన్ని, ఉచ్చారణను అనుసరించి గుర్తులను, లెక్కలకు సంబంధించి సాంకేతిక పదాలను, సంగీతానికి సంబంధించిన గుర్తులను తేలికగా రాసే విధంగా లిపి సిద్దం చేసారని తెలిపారు. అంధుల లిపి కోసం లూయిస్ బ్రెయిలీ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. అనంతరం జిల్లాలోని దివ్యాంగులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్కరించి మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అంధుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, సిడిపిఓ కవిత,సంబంధిత అధికారులు,దివ్యాంగులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# ప్రజా పాలన దరఖాస్తులను ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆన్‌లైన్ లో ఎంట్రీ చేయాలి



- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **జనవరి 17లోపు ప్రజాపాలన దరఖాస్తుల ఆన్ లైన్ ఎంట్రీ పూర్తి చేయాలి**
- **ప్రజా పాలన దరఖాస్తులను ఆన్లైన్ ఎంట్రీకై డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి -05 అక్షరం న్యూస్**

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రజా పాలన దరఖాస్తులను కట్టుదిట్టంగా ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆన్ లైన్ లో ఎంట్రీ చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన దరఖాస్తులను ఆన్ లైన్‌లో నమోదు చేసే అంశంపై డేటా ఎంట్రీ ఆపరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రజా పాలన కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక పోర్టల్ రూపొందించిందని, మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులను డేటా ఎంట్రీ ఆపరేటర్ లు ఆన్ లైన్ ప్రజా పాలన వెబ్ సైట్ లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు.

ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజలు ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చి తమ దరఖాస్తులు సమర్పించారని, అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు సదరు దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేయడం చాలా కీలకమని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే దిశగా డేటా ఎంట్రీ ఆపరేటర్లు దరఖాస్తుదారుల వివరాలను ఎలాంటి చిన్న పొరపాటు కూడా లేకుండా ఆన్లైన్లో భద్రపరచాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రజాపాలన వెబ్ సైట్ లో డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు లాగిన్ అందిస్తామని, మండలాలలో అవసరమైన మేర కంప్యూటర్లు, వేగవంతమైన అంతర్జాలం మొదలగు ఏర్పాట్లు చేశామని, వెంటనే దరఖాస్తులు ఆన్లైన్ లో నమోదు చేయడం ప్రారంభించి ప్రభుత్వం నిర్దేశించిన జనవరి 17 గడువులోగా మన జిల్లాలో వచ్చిన ప్రజా పాలన దరఖాస్తులను పూర్తిస్థాయిలో ఆన్లైన్లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు.

ప్రజా పాలన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసే సమయంలో దరఖాస్తుదారుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు నెంబర్, వారి కుటుంబ సభ్యుల వివరాలు, వారు దరఖాస్తు చేసుకున్న పథకాలకు సంబంధించిన వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా కట్టుదిట్టంగా నమోదు చేసి సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రజా పాలన దరఖాస్తులు ఆన్లైన్ లో నమోదు చేసే సమయంలోదరఖాస్తుదారుల వివరాలు అసంపూర్ణంగా ఉంటే వెంటనే సంబంధిత ఎంపీడీవో లేదా తహసిల్దార్ కు సమాచారం అందించాలని,దరఖాస్తుదారుల నుంచి అసంపూర్ణంగా ఉన్న సమాచారం సేకరించి వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని ఎట్టి పరిస్థితుల్లో దరఖాస్తులను తిరస్కరించడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ, డి.పి. ఓ. చంద్రమౌళి, ఈ.డి.ఎం. కవిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రజల తరఫున ఉద్యమిస్తాం : మాజీ ఎమ్మెల్యే రసమయ బాలకిషన్



కరీంనగర్, తిమ్మాపూర్ జనవరి 04 (అక్షరం న్యూస్)

మానకొండూర్ మండలకేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని రద్దు చేయడంపై మండిపడ్డారు. ఈ రద్దు తో ఇంటి పైకప్పు వరకు నిర్మాణం జరిగిన లబ్ధిదారులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని అన్నారు. నన్ను గెలిపించడం ప్రజలకు నచ్చకనే నిన్ను గెలిపించారని గెలిచిన తర్వాత నియోజకవర్గంలో చేయాల్సిన అభివృద్ధి పనులపై దృష్టి సారించకుండా అధికారంలోకి వచ్చినంకదా అని వేడుకలు చేసుకుంటూ అధికార మదం, కామంతో మహిళల పట్ల చిల్లగా ప్రవర్తించడమే కాక దాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్ష నాయకులమైన తమ క్యారెక్టర్ పై బురద జల్లుతూ తనను ఇందులోకి లాగుతున్నాడని కవ్వంపల్లి అధికారం లోకి రాకముందు చేసింది అదే పని వచ్చాక కూడా చేస్తుంది అదే పని అని, ఓడిపో యాం కదా అని మీ తప్పులను సరిదిద్దుకోవడం కోసం మమ్మల్ని తప్పు పట్టడం మంచిది కాదని ఇకనైనా నీ పద్ధతి మార్చుకొని ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను నెరవేర్చే పనిలో దృష్టి పెట్టాలని, లేదంటే ప్రజల పక్షాన నిలబడి ప్రజలకు హామీలు అందేవరకు పోరాడుతామని కవ్వంపల్లిని రసమయి బాలకిషన్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జెడ్పీటీసీ తాళ్ళపల్లి శేఖర్ గౌడ్, తిమ్మాపూర్ ఎంపిపి కేతిరెడ్డి వనితా దేవేందర్ రెడ్డి సర్పంచ్ లు రొడ్డ పృథ్వీరాజ్,రామంచ గోపాల్ రెడ్డి , పిట్టల మధు నెల్లి మురళి, ఉండింటి శ్యాంసన్,శాతరాజు యాదగిరి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే: మదన్ మోహన్ రావు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 5/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మున్సిపల్ కేం ద్రంలోని 12వ వార్డులో శుక్రవారం ప్రజా పాలన అభయ హస్తం గ్యారంటీల దరఖా స్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎ మ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా ప్రతి ఒక్కరి నుండి ద రఖాస్తులు స్వీకరించాలని అధికారులకు సూచించారు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి నిజమైన లబ్ధిదారులకు ఫలా లు అందేలా కృషి చేస్తాననీ అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి చిన్నబాలి సామేల్ మాజీ ఎంపీటీసీ శఖవత్ అలి తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మండల యూత్ అ ధ్యక్షుడు అజహర్ ఖాద్రి కురుమ సాయి బాబా నాగం గోపికృష్ణ గఫార్ వసీం తదిత రులు పాల్గొన్నారు

## ఆధార్ అప్ డేట్ సమయంలో నిర్ణీత రుసుం మాత్రమే చెల్లించాలి

**అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్**

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -05 అక్షరం న్యూస్

ఆధార్ అప్ డేట్ సమయంలో నిర్ణీత రుసుం మాత్రమే చెల్లించాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్ కార్డులో మన వివరా లను అప్ డేట్ చేసుకునే సమయంలో రిసిప్ట్ లో వచ్చే రుసుము డబ్బులు మాత్రమే చెల్లించాలని, అధిక డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డు కేంద్రాలు, మీ-సేవ కేంద్రాలలో అధిక డబ్బు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ప్రభుత్వం నిర్ణయించిన రుసుము కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రామగుండం ఎమ్మెల్యేకు ఘనంగా సత్కారం



జ్యోతి నగర్ జనవరి 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కాంగ్రెస్ పార్టీ నాయకులు 39 వ డివిజన్ గౌతమి నగర్ లో బెంద్రం సునీత-రాజిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కు అభినందన ఆశీర్వాద సభ"ను ఏర్పాటు చేశారు. భారీ గజమాలతో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి :బెంద్రం సునీత-రాజిరెడ్డి తదితరులు స్వాగతం పలికారు. గజమాల వేసి ఘనంగా సత్కరించారు ఈ అభినందన సభలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ సమస్యల విషయమై ప్రభుత్వ పరంగా అన్నివిధాలుగా కృషి చేస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్స్ పాల్గొన్నారు...

# ఎల్లారెడ్డి నూతన తాసిల్దార్‌గా అల్లం మహేందర్ కుమార్

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 5/అక్షరం న్యూస్:



ఎల్లారెడ్డి మండల నూతన తాసిల్దార్ గా అల్లం మహేందర్ కుమార్ శు క్రవారం బాధ్యతలు స్వీకరించారు ఈ సం దర్భంగా డిప్యూటీ తాసిల్దార్ సంగమేశ్వర్ కార్యాలయ సిబ్బంది అభినందించి ఆయ నకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సంద ర్భంగా తాసిల్దార్ మహేందర్ కుమార్ మా ట్లాడుతూ మండల ప్రజలకు తన వంతు సేవలు అందించేందుకు ముందుంటానని ప్రజల సమస్యల అవసరాలకు అనుగుణం గా పనిచేస్తానని తెలిపారు ఈ కార్యక్రమం లో కార్యాలయ సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థిని



కొడకండ్ల,జనవరి05(అక్షరం న్యూస్):

కొడకండ్ల మండల కేంద్రంలోని ఆదర్శపాఠశాల మరియు జూనియర్ కళాశాల యందు బైపీసి మొదటి సంవత్సరం చదువుతున్న ఆవుల సంజన,తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ వారు జనగామ జిల్లా నిడిగొండలో నిర్వహించిన జిల్లా స్థాయి బాలికల కబడ్డీ పోటిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు జనవరి 11 నుండి 14 వ వరకు సిద్దిపేట జిల్లా గజ్వేల్ నందు జరగనున్నాయి.ఈ సందర్భంగా విద్యార్థిని ఆవుల సంజనను ప్రిన్సిపాల్ జి.సునితా విజయ్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ప్రజల వద్దకే "ప్రజా పాలన"



పెద్దపల్లి రూరల్ జనవరి 5 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం పెద్దకల్వల, పెద్దబొంకూర్, రాంపెల్లి గ్రామాలలో "ప్రజా పాలన" అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రజలు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని ప్రతి నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలి అనేదే ఈ ప్రజల ప్రభుత్వం యొక్క ఉద్దేశం అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో, 6 గ్యారంటీలను బాధ్యతాయుతంగా అమలు చేయడం జరుగుతుంది అని అలాగే ముందుగానే ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రెండు పథకాలను అమలు చేయడం జరిగింది,మిగతా 4 పథకాలను ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.ఈ ప్రజా పాలనా దరఖాస్తుల స్వీకారణ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారులు పరిష్కరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు సర్పంచ్ కారెంగుల రమేష్, కంపర్తి శ్రీలేఖ ప్రభాకర్ రావు, ఉప సర్పంచ్ ఆర్కుటి సంతోష్, పేగడ రమేశ్,కట్కూరి సుధాకర్ రెడ్డి చెవుల తిరుపతి, కనపర్తి సంపత్ రావు, రమేష్, మిట్టపల్లి కంకాయ్యా,మొట్టపల్లి శ్రీకాంత్, కల్వల తిరుపతి, సతీష్, రవి , రాజు, వెంకటేష్,ఎంపీటీసీ లు మరియు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ హైకోర్టు కీలక తీర్పు

- **27వ వారంలోనూ అబార్షన్‌కు అనుమతి**

న్యూఢిల్లీ,జనవరి5(అక్షరం న్యూస్ ఢిల్లీ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. వివాహానంతరం వచ్చే గర్భాన్ని మహిళ 27వ వారంలోనూ అబార్షన్ చేయించుకునేందుకు అనుమతిచ్చింది. ఇటీవల తనకు గర్భం వద్దని కోర్టును సంప్రదించిన మహిళ వేసిన పిటిషన్ పై విచారణ చేపట్టిన ఢిల్లీ కోర్టు.. భర్త మరణించిన తర్వాత తనకు తీవ్ర మానసిక సమస్యలు మొదలయ్యాయని తెలిపింది. ఈ విషయాలను పరిగణలోకి తీసుకున్న కోర్టు.. తాజాగా ఆమె 27వారాల గర్భవిచ్చిత్తికి అనుమతిస్తున్నట్టు జస్టిస్ సుబ్రహ్మణ్యం ప్రసాద్ తీర్పు వెల్లడించారు. 27వారాలు దాటినప్పటికీ ఆ మహిళకు అబార్షన్ చేయాలని కోర్టు ఎయిమ్స్ ఆస్పత్రిని కోరింది. పిటిషన్ దాఖలు చేసిన మహిళ ఒక వితంతువని ఢిల్లీ ఎయిమ్స్ ఇచ్చిన నివేదిక ప్రకారం.. భర్తను కోల్పోయిన ఆమె తీవ్రమైన మానసిక సమస్యతో బాధపడుతోంది. ఆమె మానసిక పరిస్థితి సరిగా లేనందున ఆమె గర్భంతో ఉంటే తనకు తాను హాని చేసుకునే అవకాశముందని పలు నివేదికలు సూచించినందున కోర్టు.. ఈ కీలక నిర్ణయాన్ని వెలువరించింది. ఇలాంటి ఘటనే గతంలో ముంబయిలో జరిగింది. గుండె సంబంధిత సమస్యతో బాధపడిన ఓ మహిళ 27 వారాల గర్భవిచ్ఛిత్తికి బాంబే హైకోర్టు గతంలో అనుమతించింది. కోర్టు ఆదేశాలతో ముంబయిలోని పరేల్ కేఈఎం ఆస్పత్రి వైద్యులు ఆగస్టు 8న అత్యవసర అబార్షన్ నిర్వహించగా.. శిశువు సజీవంగా జన్మించింది.

## కాంగ్రెస్‌ను బద్నామ్ చేసే కుట్ర

- **బిఆర్ఎస్ 420 బుక్‌లెట్‌పై విహెచ్ ఆగ్రహం**

హైదరాబాద్,జనవరి5 అక్షరం న్యూస్(బీఆర్ఎస్ నేతలకు పనిలేక 420 బుక్ లెట్‌తో కాంగ్రెస్ పార్టీని బద్నామ్ చేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపెంచారన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ ఎన్ని హామీలు నెరవేర్చారో ప్రజలకు చెప్పాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవరు స్తుందని బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు భయం పట్టుకుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన దళితులకు మూడు ఎకరాల భూమి ఇంటికో ఉద్యోగ హామీలు నెరవేర్చలేకపోయారని విమర్శించారు.

# ప్రభుత్వ పథకాలను అందరు సద్వినియోగం చేసుకోవాలి

- **మున్సిపల్ కమిషనర్,కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్**



పెద్దపల్లి టౌన్ జనవరి 05 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణంలోని 18వ వార్డు తెలుగువాడలో ప్రజాపాలన కార్యక్రమం శుక్రవారం రోజున ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ మున్సిపల్ కమిషనర్ వార్డ్ కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ ప్రారంభించడం జరిగింది అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని ప్రతి ఒక్కరికి అభయ హస్తం పథకం ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు అందించాలని లక్ష్యంతో ప్రజా పాలన కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు 6 గ్యారెంటీల ద్వారా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 2500 రూపాయలు ఆర్థిక సహాయం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ రైతు భరోసా పథకం ద్వారా రైతులకు కౌలు రైతులకు ఎకరానికి 15000 రూపాయలు వ్యవసాయ కూలీలకు ప్రతి సంవత్సరం 12000 రూపాయలను నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు తెలంగాణ అమరవీరులకు ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ చెయూత పథకం ద్వారా 4000 పెన్షన్ అందిస్తుందని తెలిపారు.

ఈ యొక్క పథకాన్ని పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలందరూ ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు అలాగే 18వ వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఏమైనా సమస్యలు ఉంటే నాదృష్టికి తీసుకురావాలన్నారు సమస్యలను తప్పకుండా పరిష్కారిస్తాని అని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ చైర్మన్ కొలిపాక నర్సయ్య మున్సిపల్ కమిషనర్ మరియు కొలిపాక సంపత్ కొలిపాక సంధ్య చిరంజీవి గంగుల సంతోష్ మౌటం శంకర్ రాజమౌగిలి ఆశాలు పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# రెండో రోజూ బిజీగా సిఎం రేంవత్ రెడ్డి

**యూపిపిఎస్సీ చైర్మన్ మనోజ్ సోనీతో భేటీ**

న్యూఢిల్లీ,జనవరి5అక్షరం న్యూస్

ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి రెండో రోజు బిజీగా పర్యటన కొనసాగుతోంది. యూపీఎస్ సీ ఛైర్మన్ మనోజ్ సోనీతో భేటీ అయ్యారు. రేవంత్ తో పాటు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి , మరో ఇద్దరు ఐఏఎస్‌లు ఉన్నారు. యూపిపిఎస్సీ పనితీరు పరిశీలన, పరీక్షల నిర్వహణతో పాటు ఇతర అంశాలపై అధ్యయనం చేస్తున్నారు. అధికారంలోకి రాగానే టీఎస్ పీఎస్ సీని ప్రక్షాళన చేస్తామన్న రేవంత్..ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే టీఎస్ పీఎస్ సీ బోర్డులోని చాలా మంది అధికారులు రాజీనామా చేశారు. కేరళలో ఇప్పటికే పర్యటించి...అక్కడి సర్వీస్ కమిషన్ పనితీరును పరిశీలించింది అధికారుల బృంద పరిశీలించింది. ఈ క్రమంలోనే యూపీఎస్సీ ఛైర్మన్‌తో చర్చించిట్లు సమాచారం. యూపిపిఎస్స తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను పటిష్టం చేయాలని సిఎం రేవంత్ పట్టుదలగా ఉన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. గురువారం ఏఐసీసీ కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు ముగ్గురు కేంద్ర మంత్రులను ఆయన కలిశారు. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయడం లక్ష్యంగా ఆయన ప్రభుత్వ చర్యలను వేగవంతం చేశారు. ఉదయం 11 గంటలకు యూపీఎస్సీ చైర్మన్ డాక్టర్ మనోజ్ సోనీని రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, మరికొందరు ఉన్నతాధికారులు కలిశారు. యూపీఎస్సీ పనితీరు పరిశీలించి తెలుసుకున్నారు. పరీక్షల నిర్వహణ ఇతర అంశాలను సీఎం రేవంత్ రెడ్డి, అధికారులు అధ్యయనం చేస్తున్నారు.

## ఢిల్లీలోనే మకాం వేసిన షర్మిల

**కెసి వేణుగోపాల్, ఖర్గేలతో విడివిడిగా భేటీ**



న్యూఢిల్లీ,జనవరి5 అక్షరం న్యూస్

కాంగ్రెస్ పార్టీలో చేరిన షర్మిల ఢిల్లీలోనే ఉంటూ అక్కడి అగ్ర నేతలందరితో భేటి అవుతున్నారు. శుక్రవారం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో వైఎస్ షర్మిలా రెడ్డి సమావేశమ య్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. ఈ సమావేశంలో మాణిక్కం ఠాగూర్ కూడా పాల్గొన్నారు. ఉదయం కేసీ వేణుగోపాల్‌ను షర్మిలారెడ్డి కలిశారు. ఆమె తన రోల్ ఏమిటో తెలుసుకునే ప్రయత్నంలో ఉన్నారు. అలాగే తనకు ఎలాంటి బాధ్యతలు అప్పగిస్తారన్నదానిపై ఆసక్తిగా ఉన్నారు. మరోవైపు ఎపిలోనూ ఆమె రాకకోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే మంగళగిరి ఎమ్మెల్యే ఆల్ల రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ లో చేరేందుకు సిద్దమని ప్రకటించారు. కాంగ్రెస్ దేశంలో అతి పెద్ద లౌకిక పార్టీ. అది దేశ సంస్కృతిని కాపాడింది. ఈ దేశ పునాదిని నిర్మించింది కాంగ్రెస్ పార్టీయే. దేశంలో అన్ని వర్గాలకు సేవలందించింది. రాహుల్ భారత్ జోడో యాత్ర ద్వారా భారత ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారు. ఆయన వల్లే కర్ణాటకలో కాంగ్రెస్ విజయం సాధించింది. తెలంగాణలో కూడా గెలవడం ఖాయమని తెలిసి.. కేసీఆర్ వ్యతిరేక ఓట్లు చీలకుండా ఉండేందుకు కాంగ్రెస్ కు మద్దతిచ్చాను. తెలంగాణలో కాంగ్రెస్ విజయంలో ఆ రకంగా నా పాత్ర కూడా ఉన్నందుకు సంతోషంగా ఉంది. కుల, మత. వర్గ తేడాల్లేకుండా ప్రతి సెవర్గానికీ నమ్మకం కలిగించే పార్టీ కాంగ్రెస్. రాహుల్, ఖర్గే నాయకత్వంలో ప్రజలకు మేలు చేస్తుందన్న విశ్వాసం నాకుందని పార్టీలో చేరిన తర్వాత షర్మిల తెలిపారు

## దిల్‌బాగ్ సింగ్ ఇంట్లో నోట్ల కట్టలు


**మద్యం బాటిళ్లు, బంగారం వెండి స్వాధీనం**





చండీగఢ్,జనవరి5(అక్షరం న్యూస్

అక్రమ మైనింగ్ కేసులో హరియాణా నేత దిల్‌బాగ్ సింగ్ ఇంట్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జరిపిన సోదాల్లో కోట్ల రూపాయల నగదు బయటపడింది. విదేశాల్లో తయారైన తుపాకులు, 100 మద్యం బాటిళ్లు, కేజీల కొద్ది బంగారం, వెండిని అధికారులు గుర్తించారని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. దిల్‌బాగ్ సింగ్, ఆయన అనుచరులకు చెందిన ప్రాంతాల్లో ఈ సోదాలు జరిగాయి. గురువారం ఉదయం మొదలైన ఈ తనిఖీలు శుక్రవారం కూడా కొనసాగాయి. ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ నేత దిల్‌బాగ్ సింగ్‌తో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యే సురేందర్ పన్వార్‌పై కూడా ఈడీ దృష్టి సారించింది. మనీలాండరింగ్ చట్టం కింద సోనిపత్, మొహాలీ, ఫరీదాబాద్, చండీగఢ్, కర్నాల్, యమునా నగర్‌లోని 20 ప్రాంతాల్లో ఈ సోదాలు జరుగుతున్నాయి. యమునానగర్ దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో మైనింగ్‌పై జాతీయ హరిత ట్రైబ్యునల్ నిషేధం విధించిన తర్వాత కూడా ఆ తరహా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు వీరిపై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో పలు కేసులు నమోదు కాగా.. ఈడీ మనీలాండరింగ్ కింద దర్యాప్తు ప్రారంభించింది. అక్రమ మైనింగ్‌కు సంబంధించిన దస్త్రాలను ఈడీ పరిశీలిస్తోంది. ఈ దాడుల్లో అనేక కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు వార్తలు వచ్చినప్పటికీ.. వాటిపై ఎలాంటి అధికారిక ధ్రువీకరణ లేదు. సింగ్.. యమునానగర్ మాజీ ఎమ్మెల్యే కాగా.. పన్వార్ సోనిపత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.



## ఇంటింటికీ అయోధ్య శ్రీరాముని అక్షింతలు పంపిణీ

అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముని అక్షింతలను శుక్రవారం మండలంలోని గాగిరెడ్డిపల్లిలో ఆ గ్రామంలోని భక్తులు, కళాకారులు ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అయోధ్యలో ఈ నెల 22 శ్రీరాముని విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకుని అయోధ్య రామ జన్మభూమి తీర్థకేత్ర ట్రస్టు నుంచి వచ్చిన అక్షింతలు, ఫొటో ప్రతిమ కార్డుతో పాటు శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర అయోధ్య నుండి వచ్చిన శ్రీ రామ జయ రామ జయ జయ రామ అనే విజయ మహామంత్ర కరపత్రం గ్రామంలోని ప్రతి ఇంటికీ పంపిణీ చేసినట్టు తెలిపారు. భవ్యమైన శ్రీ అయోధ్య రామ మందిర నిర్మాణం కోసం రెండు సవత్సరాల క్రితం "గ్రామ సంచలన సమితి" ద్వారా మందిర నిర్మాణ నిధి సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. "శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారి అధ్వర్యంలో భవ్యమైన శ్రీ రామ మందిర నిర్మాణ పనులు పూర్తి అయి 22వ తేదీ రోజున ప్రాణప్రతిష్ట కార్యక్రమం ద్వారా దేశ ప్రజలందరికీ రాములవారి దర్శనం అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో.... రాములవారి పదాల చెంత పూజ కార్యక్రమాల ద్వారా వచ్చిన అక్షింతలు ప్రతి ఇంటికీ పంపిణీ చేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని భక్తులు, కళాకారులు, ప్రజలు పాల్గొన్నారు .

జర్నలిస్టు మొలుగూరి రమేశ్

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చలి తీవ్రత

- మంచుదుప్పటి కప్పకున్న అటవీప్రాంతం

హైదరాబాద్,జనవరి5(అక్షరం న్యూస్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. గతం వారం రోజులుగా ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోతున్నాయి. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఎముకలు కొరికే చలితో వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెల్లవారుజాము నుంచే మంచు దట్టంగా అలుముకొని.. ఉదయం 9 గంటలు దాటినా సూర్యుడు కనపడటం లేదు. పొగమంచు కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చలి ప్రభావంతో వృద్ధులు, చిన్నారులు, రైతులు, వ్యవసాయ కూలీలు అవస్థలు పడుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో దట్టమైన పొగమంచుతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఉదయాన్నే రహదారి సరిగ్గా కనబడక వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో నారింజ పండ్ల వాహనం బోల్తా పడింది. తాజాగా, సితగొంది సమీపంలోనూ ఓ రోడ్డు ప్రమాదం జరిగింది. మరోవైపు, పొగమంచు కారణంగా శనగ, పత్తిపంటలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చలి నుంచి రక్షణ పొందేందుకు స్వెట్టర్లు, చలిమంటలను ఆశ్రయిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉదయాన్నే ఎక్కడ చూసినా చలిమంటలే దర్శనమిస్తున్నాయి. గతేడాదితో పోలిస్తే ఈసారి చలి తీవ్రత పెరిగిందని.. ఉదయం వాకింగ్ సమయం కూడా ఆలస్యంగానే ప్రారంభమవుతుందని పలువురు చెబుతున్నారు. ఓ వైపు చలి, మరోవైపు పొగమంచుతో ఉదయం పూట బయటకు రావాలంటేనే ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అడవులు అత్యధికంగా ఉన్నాయి. దీంతో అటవీ, ఏజెన్సీ ప్రాంతాల్లో అత్యధికంగా చలి తీవ్రత పెరిగింది. ఉదయం పూట పొగమంచు దట్టంగా అలుము కుంటోంది. దీంతో రహదారి సరిగ్గా కనబడక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుక్రవారం ఉదయం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని గిన్నెధారిలో 12.1, కెరమెరి 12.6, ధనొర 12.6, ఆసిఫాబాద్ 12.9, తిర్యాణి లో 13.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అటు ఆదిలాబాద్ జిల్లాలోని బజార్ హత్నూర్ లో 13.3, సోనాల 13.3, పొచ్చర 13.5, అర్లి (టి)13.8, నేరడిగొండ 14.0 డిగ్రీలుగా నమోదయ్యాయి. నిర్మల్ జిల్లాలోని పెంబిలో 13.3, కుబీర్ 14.0, జామ్ లో 14.8, బిరవెల్లిలో 15.2 డిగ్రీలుగా నమోదయ్యాయి. మంచిర్యాల జిల్లాలోని నీల్వాయిలో 14.5, కొండాపూర్ 14.6, భీమారం 14.7, నెన్నెల్ 14.8, కోటపల్లిలో 15.0 డిగ్రీలుగా నమోదయ్యాయి.

## కన్న తండ్రే కాలనాగులా కాటేశాడు

- నమ్మకంతో బయటకు వెళితే మరిన్ని బాధలు
- పలుమార్లు అత్యాచారానికి గురైన బాలిక
- పోలీసులకు ఫిర్యాదుతో కేసు నమోదు

హైదరాబాద్,జనవరి5(అక్షరం న్యూస్

కంటికి రెప్పలా కాపాడాల్సిన తండ్రే ఆ యువతి పాలిట మృగాడయ్యాడు. లైంగికంగా వేధిస్తూ పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఎవరికీ చెప్పొద్దని బెదిరించాడు. చివరికి భరించలేని బాధితురాలు, అమ్మా.. నన్ను నాన్న ఇలా చేస్తున్నాడంటూ తల్లికి చెప్పినా ఆమె పట్టించుకోలేదు. తండ్రిపై లేనిపోనివి చెప్పొద్దంటూ మందలించింది. ఇక దిక్కు తోచని స్థితిలో తండ్రి బారి నుంచి తప్పించుకునేందుకు ఆమె బయటకు రాగా.. అక్కడ కూడా మరో మృగాడు వేటాడాడు. తండ్రి నుంచి తప్పించుకునేందుకు ఆమె వేసిన అడుగులు మరింత ప్రమాదంలోకి నెట్టేశాయి. రైలులో పరిచయమైన ఓ యువకుడితో ప్రేమాయణం సాగినా, ఉపాధి ఆశతో మరో యువకుడి వెంట వెళ్లి మోసపోయింది. హైదరాబాద్ జీడిమెట్ల పరిధిలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది.బీహార్ కు చెందిన ఓ కుటుంబం ఉపాధి కోసం వలస వచ్చి కుత్బుల్లాపూర్ లో నివాసం ఉంటున్నారు. వారికి ముగ్గురు పిల్లలు. కుమార్తె (18) తొమ్మిదో తరగతి వరకూ చదువుకుంది. కుటుంబీకులు కరోనా కారణంగా చదువు మాన్పించడంతో ప్రస్తుతం ఆమె ఇంటి వద్దే ఉంటోంది. ఈ క్రమంలో కొంతకాలంగా తండ్రి లైంగికంగా వేధించడం ప్రారంభించాడు. పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఎవరికీ చెప్పొద్దంటూ కుమార్తెను బెదిరించాడు. అయితే, తండ్రి ఇలా చేస్తున్నాడంటూ కుమార్తె తన తల్లికి చెప్పగా ఆమె పట్టించుకోలేదు. తండ్రిపై లేనిపోనివి చెప్పొద్దంటూ కట్టడి చేసింది. దీంతో తండ్రి బారి నుంచి బయటపడాలని ఆమె అనుకుంది. గతేడాది దీపావళికి వీరి కుటుంబం బీహార్ నుంచి నగరానికి రైలులో వస్తున్న సమయంలో అదే రాష్ట్రానికి చెందిన సంతోష్ అనే యువకుడితో రైలులో ఆమెకు పరిచయం ఏర్పడింది. అదే సమయంలో ఇద్దరూ తమ సోషల్ మీడియా అకౌంట్ల వివరాలను షేర్ చేసుకున్నారు. ఇక అప్పటి నుంచి ఇద్దరూ ఇన్ స్టాలో చాట్ చేసుకునేవారు. ఈ క్రమంలోనే అతను బడంగ్ పేట గాంధీనగర్ లో ఉన్నట్లు చెప్పాడు. పరిచయం కాస్త ప్రేమగా మారగా.. గత నెల 26న సంతోష్ కలవాలని కోరడంతో సదరు యువతి సికింద్రాబాద్ వెళ్లింది. చెప్పకుండా బయటకు వెళ్లినందుకు తనను కొడతారనే భయంతో ఆమె మళ్లీ తిరిగి సికింద్రాబాద్ స్టేషన్ కే వెళ్లిపోయింది. అక్కడ రవి అనే వ్యక్తి ఫోన్ తీసుకుని సంతోష్ కు కాల్ చేసింది. సంతోష్ ఆమెను తన ఇంటికి రమ్మని పిలిచాడు. రవి సాయంతో అతని ఇంటికి వెళ్లగా.. మరుసటి రోజు ఆమెను తన ఇంటికి వెళ్లిపోవాలని సంతోష్ చెప్పాడు. దీంతో వెంట వచ్చిన రవిని తనకు ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని యువతి అడిగింది. అతను సరేనంటూ అమీన్ పూర్ లోని తన గదికి తీసుకెళ్లాడు. రెండు రోజులు అక్కడే ఉన్న ఆమెపై గత నెల 29న మద్యం మత్తులో రవి లైంగిక దాడికి పాల్పడ్డాడు. అక్కడి నుంచి తప్పించుకున్న బాధితురాలు మరుసటి రోజు కుటుంబీకులకు ఫోన్ చేసి సికింద్రాబాద్ స్టేషన్ కు రావాలని చెప్పింది. వారు అక్కడికి చేరుకున్న తర్వాత జరిగిన విషయాన్ని వివరించింది. దీంతోయువతి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు యువతిని ఆరా తీయగా.. రవితో పాటు తన తండ్రి చేసిన అఘాయిత్యంపై పోలీసులకు వివరించింది. దీంతో పోలీసులు రవితో పాటు బాధితురాలి తండ్రిపై కూడా అత్యాచారం కేసు నమోదు చేశారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు. పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్ స్పెక్టర్ పవన్ తెలిపారు.

## బస్సు యాత్రను అడ్డుకున్న అంగన్‌వాడీలు

హైదరాబాద్,జనవరి5(అక్షరం న్యూస్ ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరిలోని రాపూరు క్రాస్ రోడ్డు వద్ద వైసీపీ సాధికారిక బస్సుయాత్రను అంగన్ వాడీ మహిళలు అడ్డుకున్నారు. సీఎం జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీతాలు ఎందుకు పెంచరంటూ నేతలను అంగన్ వాడీ మహిళలు ప్రశ్నించారు. వైసీపీ ప్రజాప్రతినిధులు, నేతలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కొద్దిసేపు తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. అంగన్ వాడీ మహిళలను పోలీసులు పక్కకులాగి బస్సుయాత్రను కొనసాగించారు.

# షర్మిల రాకతో వేడెక్కనున్న ఎపి

- మారనున్న రాజకీయ సమీకరణాలు
- కాంగ్రెస్‌కు కలిసి వస్తుందనన్న ప్రచారం




హైదరాబాద్,జనవరి5(అక్షరం న్యూస్

ఎపి రాజకీయాలు వేడెక్కాయి. అనూహ్య మలుపులు తిరగబోతున్నాయి. షర్మిల రాకతో ఇక తమకు అంతా సానుకూలమే అన్న ధోరణిలో కాంగ్రెస్ నేతలు ఉన్నారు. అన్నత జగన్ వదిలిన బాణాం ఇప్పుడు బూమరాంగ్ అవుతోంది. ఈ బాణం అన్నను దెబ్బతీయడానికా లేక..టిడిపి, జనసేన, బిజెపిలను దెబ్బతీయడానికా అన్నది ప్రజల చేతుల్లో ఉంది. షర్మిలను ఎపి కాంగ్రెస్ రాజకీయాల్లో దింపేది లేనిదీ ఇంకా స్పష్టం చేయలేదు. అయితే తెలంగాణలో ఆమెతో పనిలేదు. తనవల్లనే తెలంగాణలో కాంగ్రెస్ గెలిచిందని షర్మిల చెప్పుకోవడం కూడా అతిశయం తప్ప మరోటి కాదు. ఢిల్లీలో ఓ వైపు షర్మిల కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న సమయంలోనే..ఎపి సిఎం జగన్ తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్‌ను పరామర్శ పేరుతో కలిసి చర్చించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సంక్షేమమే ఎజెండాగా ప్రజల్లోకి వెళ్లిన వైఎస్ జగన్ తను ఇచ్చిన మేనిఫెస్టోలో ప్రతీ వాగ్దానాన్ని నెరవేర్చానని పదే పదే చెబుతూనే వస్తున్నారు. ఆ నమ్మకంతోనే వైనాట్ 175 అంటూ ..ఎన్నికలకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారు. సిట్టింగ్‌లను

మార్చేయటం, వారసులకు టికెట్లు ఇవ్వటం వంటివన్నీ చేస్తున్నారు. సరిగ్గా ఇదే సమయంలో షర్మిల కాంగ్రెస్‌లో చేరి రాజకీయాల్లోనే సంచలనంగా మారనుంది. ఇది రెండోసారి అధికారంలోకి రావాలను కుంటున్న జగన్ ఆశయానికి దెబ్బగానే పరిగణించాలి. జగనన్న వదిలిన బాణంగా ఆ పార్టీ అధికారంలోకి రావటానికి సాయపడిన సొంత రక్తమే ఇప్పుడు బాకులా మారి విజయానికి అడ్డుపడనుందా.. అన్న చర్చ ఇప్పుడు ఎపి రాజకీయాల్లో సాగుతోంది. నిన్నమొన్నటి దాకా తెలంగాణ బిడ్డను అని బలంగా చెప్పిన వైఎస్ షర్మిల ఇప్పుడు శరవేగంగా ఏపీ పాలిటిక్స్ వైపు కదులుతున్నారు. అది కూడా అధికారంలో ఉన్న తన అన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ద్వారా ఢీకొనబోతున్నారు. రాజకీయాల్లో బంధుత్వాలకు తావులేదని మంత్రి పెద్దిరెడ్డి ప్రకటించారు. ఏ పార్టీతో అవమానాల పాలుపడ్డానని.. తమపై కక్షసాధించారని వైఎస్సార్ సెంటిమెంట్‌తో కాంగ్రెస్ నుంచి జగన్ బయటకు వచ్చారో ఇప్పుడు అదే పార్టీలోకి షర్మిల వెళ్తున్నార. ఢిల్లీ వెళ్లి రాహుల్, సోనియా గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతుండటం కచ్చితంగా జగన్‌కు మింగుడుపడని వ్యవహారమే. జగన్ జైలులో ఉన్నప్పుడు 2014కి ముందు వైసీపీ బాధ్యతలను భుజాన మోస్తూ సుదీర్ఘ పాదయాత్ర చేశారు షర్మిల. 2014 ఎన్నికల్లో టీడీపీని ఓడించాలని విస్తృతంగా ప్రజల్లో తిరుగుతూ పోరాడారు. కానీ టీడీపీ అధికారం కైవసం చేసుకోవటం, ఈలోగా జగన్‌కు బెయిల్ రావటంతో షర్మిల మెల్లగా యాక్టివ్ పాలిటిక్స్‌కు దూరమయ్యారు. తిరిగి 2019 ఎన్నికల టైమ్‌లో యాక్టివేట్ అయ్యారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా బైబై బాబు అనే నినాదంతో మళ్లీ ప్రజల్లోకి వెళ్లారు. వైసీపీ 151సీట్లతో అఖండమైన విజయాన్ని సాధించింది. తన కష్టాన్ని అన్నగుర్తించి పార్టీలో కీలకపదవి అప్పగిస్తారని షర్మిల.. భావించగా అది జరగలేదు. ఈ లోగా జరిగిన వేర్వేరు పరిణామాలతో షర్మిల ఏపీ నుంచి బయటకు వచ్చి తెలంగాణలో వైఎస్సాఆర్ పేరు మీద వైఎస్సార్ తెలంగాణపార్టీని స్థాపించారు. తెలంగాణలో కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయాలపై ప్రజావ్యతిరేకతను ఏకం చేస్తూ అనేక ఆందోళనలు, దీక్షలు చేశారు. తీరా ఎన్నికల టైమ్‌లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పోరాటం చేయలేక అలా అని పొత్తూ పొట్టుకోలేక బయట నుంచి సపోర్ట్ చేశారు. ఎన్నికల పోటీ నుంచి తప్పుకొని సంచలన నిర్ణయం తీసుకున్నారు. అప్పుడే షర్మిల కాంగ్రెస్ చేరతారనే ప్రచారం జరిగినా అది కాస్త ఆలస్యమై ఆఖరకు ఏపీ వైపు తిరిగింది. ఇప్పుడు షర్మిల కాంగ్రెస్‌లో తన అనుచరులతో కలిసి చేరారు. షర్మిలకు ఏపీసీసీ చీఫ్ పదవి ఇస్తారని..ఎన్నికలకు వైఎస్సాఆర్ సెంటిమెంట్ తో షర్మిల కాంగ్రెస్ ను ఏపీలో లీడ్ చేస్తారని ఊహాగానాలు నడుస్తున్నాయి. వైఎస్ సెంటిమెంట్, క్రిస్టియన్ ఓట్ బ్యాంకు షర్మిల ప్రభావితం చేస్తారని అది ఆ వైసీపీకి ఎదురుదెబ్బ కాగలదని అనుకుంటున్నదే. మరికొంత మంది మాత్రం సెంట్రల్ లెవల్లో షర్మిల సేవలను వినియోగించుకోవాలని భావిస్తోందని అంటున్నారు. ఒకప్పుడు జగనన్న వదిలిన బాణమే ఇప్పుడు అన్న రాజకీయానికి అడ్డుపడుతుందా అనే చర్చ సాగుతోంది. ఈ ఎత్తుగడలు ఫలించి కాంగ్రెస్ ఎపిలో లబ్దిపొందుతుందా అన్నది చూడాలి.

# భారత క్రికెట్ ను విశ్వవిజేతగా నిలిపిన యోధుడు





### నేడు కపిల్ దేవ్ జన్మదినం

హైదరాబాద్,జనవరి5(అక్షరం న్యూస్

కపిల్ దేవ్ రాంలాల్ నిఖంజ్ భారతదేశపు ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు. 1959, జనవరి 6న ఛండీగఢ్లో జన్మించిన కపిల్ దేవ్ భారత క్రికెట్ జట్టుకు ఎనలేని సేవలందించి దేశంలోనే కాదు ప్రపంచంలోనే అత్యున్నత ఆల్‌రౌండర్‌లలో ఒకడిగా పేరుసంపాదించాడు. 2002లో వి÷-డజెన్ పత్రికచే 20 వ శతాబ్దపు మేటి భారతీయ క్రికెటర్‌గా గుర్తింపు పొందినాడు. 1983లో సారథ్యం వహించిన ఏకైక ప్రపంచకప్ పోటీలో భారత్‌ను విశ్వవిజేతగా తీర్చిదిద్దాడు. అంతర్జాతీయ క్రికెట్ నుంచి నిష్క్రమించే నాటికి అత్యధిక టెస్ట్ వికెట్లు సాధించిన బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. 1999 అక్టోబర్ నుంచి 2000 ఆగష్టు వరకు 10 మాసాల పాటు భారత జట్టుకు కోచ్‌గా వ్యవహరించాడు. సాధించిన రికార్డులు 1994, జనవరి 30న శ్రీలంకపై బెంగుళూరులో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో న్యూజీలాండ్కు చెందిన రిచర్డ్ హాడ్లీ రికార్డును అధికమించి టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్‌గా అవతరించాడు. తరువాత ఇతని రికార్డు కూడా ఛేదించబడింది. టెస్ట్ క్రికెట్‌లో 4000 పరుగులు మరియు 400 వికెట్లు డబుల్ ఫీట్ సాధించిన తొలి ఆల్‌రౌండర్‌గా రికార్డు సృష్టించాడు.1988లో జోయెల్ గార్నల్ రికార్డును అధికమించి వన్డేలలో అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్‌గా అవతరించాడు. తరువాత 1994లో పాకిస్తాన్కు చెందిన వసీం అక్రం ఈ రికార్డును ఛేదించాడు.వన్డేలలో సెంచరీ సాధించిన మొట్టమొదటి భారతీయుడు.లార్డ్స్ మైదానంలో వరుసగా 4 సిక్సర్లు కొట్టి ఈ ఘనత పొందిన తొలి బ్యాట్స్‌మెన్‌గా అవతరించాడు. అవార్డులు1979-80 లో అర్జున అవార్డు1982 , 983లో పద్మశ్రీ అవార్డు1, 1991లో వి÷-డజెన్ క్రికెటర్ ఆఫ్ దొ ఇయర్ అవార్డు, 2002లోపద్మవిభూషణ్ అవార్డు ,వి÷-డజెన్ ఇండియన్ క్రికెటర్ ఆఫ్ ది సెంచరీ 2013లో టీమిండియా మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్ ఈ సంవత్సరానికిగానూ కల్నల్ సికె నాయుడు జీవిత సాఫల్య పురస్కారానికి ఎంపికయ్యాడు. ఈ పురస్కారంలో భాగంగా ఆయనకు ట్రోఫీ, 25 లక్షల చెక్ అంజేస్తారు. ఆల్‌టైమ్ గ్రేటెస్ట్ ఆల్‌రౌండర్లలో ఒకడైన కపిన్ భారత్ తరపున 131 టెస్టులు ఆడి 434 వికెట్లు పడగొట్టాడు. ఇదే ఫార్మాట్లో 400 వికెట్లు, 500 పరుగులు చేసిన తొలి క్రికెటర్‌గా చరిత్ర సృష్టించాడు. 225 వన్డేలు ఆడిన కపిల్ 253 వికెట్లు తీసి 3783 పరుగుల సాధించాడు. ఇతని సారథ్యంలోనే భారతజట్టు 1983లో ప్రపంచ కప్ సాధించింది.

# హైకోర్టు కొత్త భవనం కోసం వందెకరాలు

### జివో జారీచేసిన రేంవత్ ప్రభుత్వం

హైదరాబాద్,జనవరి5(అక్షరం న్యూస్

తెలంగాణ కొత్త హైకోర్టు భవనానికి 100 ఎకరాల్లో భూమి కేటాయింపు జరిగింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం బుద్వేల్, ప్రేమావతిపేటలోని స్థలం మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో 55 జారీ చేసింది. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం ఆదేశాలిచ్చింది. గత నెలలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే, పలువురు హైకోర్టు న్యాయమూర్తులు ఎంసీహెచ్‌ఆర్డీలో సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ప్రస్తుత భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో కొత్తది నిర్మించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలోనే నూతన హైకోర్టు నిర్మాణానికి సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# కాళేశ్వరంపై విచారణ అనగానే వణుకు

- అక్రమాల్లో ఎవరి వాటా ఎంతో తేలుతుంది
- మంచిని జీర్ణించుకోలేకే కెటిఆర్ చిల్లర మాటలు
- తొమ్మిదిన్నరేళ్లు తెలంగాణను అడ్డంగా దోచుకున్నారు
- బిఆర్ఎస్‌పై మంత్రి కొండా సురేఖ ఘాటు విమర్శలు



హైదరాబాద్,జనవరి5(అక్షరం న్యూస్

తెలంగాణలో గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటూ నిర్మించిన ప్రాజెక్టు కాళేశ్వరంలో లోపాలపై న్యాయ విచారణ అనగానే మాజీ సీఎం కేసీఆర్ ఆయన తనయుడు, కేటీఆర్‌లో వణుకు మొదలైందని అటవీ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం తొమ్మిదిన్నర ఏండ్లలో అమలు చేయలేని కనీస అవసరాలను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంటే జీర్ణించుకోలేక కేటీఆర్ చిల్లర మాటలు మాట్లాడుతున్నారని మంత్రి కొండా సురేఖ అన్నారు. కాళేశ్వరంపై న్యాయ విచారణ అనగానే.. బీఆర్ఎస్ అగ్రనేతల్లో,మాజీ మంత్రుల్లో వణుకు మొదలైందన్నారు. అందులో ఎవరెవరి వాటా ఎంత? ప్రజాధనం ఎంత దుర్వినియోగమైందో కక్కించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇంకా నెల కూడా కాలేదు.. కనీసం 100 రోజులు సమయం ఇవ్వకుండా అప్పుడే 100 రోజుల్లో ప్రభుత్వం పడిపోతదని మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్ ఏమి మాట్లాడుతున్నారో కొంచెం ఆలోచించి మాట్లాడితే బాగుంటదని మంత్రి సురేఖ హితవు పలికారు. తొమ్మిదిన్నర సంవత్సరాల కాలం పాటు ప్రజల సొమ్ముని దోచుకుని, అడ్డంగా బలిసి.. తెలంగాణ ప్రజల గురించి మాట్లాడే నైతిక హక్కును బీఆర్ఎస్ నేతలు కోల్పోయాని చెప్పారు. ఉద్యమకారులను అన్యాయంగా బయటకు పంపింది ఎవరు, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. మహిళలపై దాడులు జరిగినప్పుడు గానీ, కొండగట్టు వద్ద జరిగిన ఘోర ప్రమాదం లో 63 మంది చనిపోతే స్పందించని నేతలకు ఇప్పుడు నోరు లేస్తుంది ఎందుకంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులకు మూడెకరాల భూమి ఏమైంది.. తెలంగాణకు దళితుడిని తొలి ముఖ్యమంత్రి చేస్తామని చెప్పిందెవరు ? రైతుల రుణమాఫీ ఇస్తామని ఎగ్గొట్టింది ఎవరో చెప్పాలని నిలదీసారు. తొమ్మిది న్నరేండ్ల పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. బీఆర్ఎస్ అహంకారంతో పరిపాలన అస్తవ్యస్త మైందన్నారు. అధికారం కోల్పోగానే ఇప్పుడు ప్రజలపై ప్రేమ, అనురాగాలు పుట్టుకొచ్చాయా. ప్రజల కోసం తొలిరోజు నుంచే పనిచేస్తున్న తమ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించడం సిగ్గుచేటని మంత్రి కొండా సురేఖ అన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ఇచ్చిన అభయహస్తం గ్యారంటీ హామీలను అమలు చేస్తున్నాం. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. మీ కుటుంబంలోని మహిళలనో, మీ పార్టీ మహిళా లీడర్లనో ఒక్కసారి ఆర్టీసీ బస్సులో ఒక్కసారి ప్రయాణం చేయాలని చెప్పండి. మా హామీలు అమలవుతున్నాయో లేదో తెలుస్తుంది. ప్రజలను లైన్లలో నిలబెట్టి.. ప్రతిరోజు ప్రజలను గోస పెడుతున్నమని మాట్లాడటం కేటీఆర్ అహంకారానికి నిదర్శనం. గడీలు, ఫామ్ హౌజ్లో ఉన్న కేసీఆర్, కేటీఆర్‌కు ప్రజల బాధలు ఇప్పుడు కనిపిస్తున్నాయా అని మంత్రి కొండా సురేఖ ప్రశ్నించారు. వరంగల్ లో సెంట్రల్ జైల్ ను కూల్చి, హాస్పిటల్ ఎందుకు కట్టారు. హాస్పిటల్ మంచి వాతావరణంలో కట్టాలని సూచిస్తే తప్పుగా ప్రచారం చేశారు. ఆందోళనలు, ధర్నాలపై సైతం నిషేధం విధించి.. ధర్నా చౌక్‌ను ఎత్తేసిన ఘనత కేసీఆర్, కేటీఆర్ కు దక్కుతుందని ఎద్దేవా చేశారు. తాము

అధికారంలోకి రాగానే ప్రగతిభవన్ ఇనుప బారికేడ్లు తొలగించి ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ప్రజావాణి చేపట్టామన్నారు. శ్వేతపత్రాలతో ఎవరు భయపడుతున్నారు... ? తెలంగాణను అప్పులపాలు చేసింది ఎవరు? కాంగ్రెస్ వస్తే పరిశ్రమలు పోతాయి.. కరెంటు పోతుందని మీరు చేసిన విష ప్రచారం ప్రజలు ఇంకా మరిచిపోలేదు అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ తోడు దొంగలు అని, అందుకే ఎన్నికల ప్రచారంలో బీజేపీని కేసీఆర్ విమర్శించలేదన్నారు. లిక్కర్ స్కామ్ ఎటు పోయింది? ఎవరు ఎవరితో అంట కాగారు? ప్రధాని మోదీని ఒక్క మాట అనేందుకు కేసీఆర్ భయపడ్డారు! ల్యాండ్ క్రూజర్ వెహికల్స్ 22 కొనుగోలు చేసి విజయవాడలో పెట్టింది నిజం కాదా? వీవీఐపీల భద్రత కోసం వాహనాలు కొనుగోలు చేయాలని కేబినెట్ మీటింగ్ లో నిర్ణయం తీసుకుంటే ప్రజలకు ఎందుకు చెప్పలేదు అని ఆమె ప్రశ్నించారు. బిఆర్ఎస్ అక్రమాలను వదిలేది లేదని హెచ్చరించారు.



## ఆర్థికంగా చితికిపోయాం..ఆదుకోండి

- నిర్మలమ్మకు సిఎం రేవంత్ వినతి
- రోణమంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ

న్యూఢిల్లీ,జనవరి5((అక్షరం న్యూస్

ఢిల్లీలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం రెండురోజుల పర్యటన ముగిసింది. ఏఐసీసీ నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల సన్నాహక భేటీలో పాల్గొనేందుకు ఢిల్లీకి వచ్చిన రేవంత్, ఉత్తమ్.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పూరీ, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌లతో విడివిడిగా భేటీ అయ్యారు.

శుక్రవారం రక్షణమంత్రి రాజ్‌నాథ్‌తో సమావేశమయ్యారు. రక్షణ శాఖ భూములు, కంటోన్మెంట్ సమస్యలపై చర్చించారు. అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. సుమారు గంట పాటు సమావేశం కొనసాగింది. కేంద్ర నుంచి బీఆర్జీఎఫ్ కింద రావలసిన రూ.1800 కోట్ల రూపాయల బకాయిలు ఇవ్వాలని వినతించారు. 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం తీవ్రమైన అప్పుల ఊబిలో కూరుకుపోయిన విషయాన్ని ఆర్థికమంత్రి దృష్టికి తీసుకువచ్చిన సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్.. రాష్ట్రానికి తగిన ఆర్థిక సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## గీతం వర్సిటీ బిల్డింగ్‌పై నుంచి దూకి విద్యార్థి ఆత్మహత్య

హైదరాబాద్,జనవరి5((అక్షరం న్యూస్

సంగారెడ్డిలో విషాదం చోటుచేసుకుంది. నగరంలోని గీతం విశ్వవిద్యాలయం లో బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. యూనివర్సిటీ భవనంపై నుంచి దూకి రేణుశ్రీ(18) అనే యువతి శుక్రవారం బలవన్మరణానికి పాల్పడింది. మాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణలపై దర్యాప్తు చేస్తున్నారు. యువతి ఆత్మహత్య చేసుకుంటుండగా తోటి విద్యార్థులు వీడియో తీయగా.. వారిని కూడా పోలీసులు విచారిస్తున్నారు. యాజమాన్యంతోనూ మాట్లాడుతున్నారు.

## గుండెపోటుతో టెన్త్ విద్యార్థి మృతి

హైదరాబాద్,జనవరి5((అక్షరం న్యూస్

వయసుతో తేడా లేకుండా ప్రాణాలు తీస్తున్న గుండెపోటు.. జిల్లాలో ఓ యువ ప్రాణాన్ని బలిగొంది. ధన్వాడ గిరిజన గురుకుల పాఠశాలలో శుక్రవారం విషాదం చోటు చేసుకుంది. గుండెపోటుతో పదో తరగతి విద్యార్థి ఒకరు క్లాస్ రూమ్ ముందే కుప్పకూలి.. కన్నుమూశాడు.హన్వాడ మండలం బుడుమ తండాకు చెందిన 10వ తరగతి విద్యార్థి శ్రీకాంత్ (15) ధన్వాడ గిరిజన గురుకుల పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నాడు. శుక్రవారం ఉదయం టిఫిన్ చేసిన శ్రీకాంత్ క్లాస్‌కు వెళ్తున్న సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిపడిపోయాడు. తోటి విద్యార్థులు అది గమనించి సిబ్బందికి సమాచారం అందించారు. వారు హుటాహుటిన ధన్వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రథమ చికిత్సలు చేసిన అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కొరకు జిల్లా ఆసుపత్రికి తరలించారు.అయితే నారాయణపేట జిల్లా ఆస్పత్రిలో వైద్యులు పరీక్షించి అప్పటికే అతను మరణించినట్లు తెలిపారు. గుండె పోటు కారణంగానే శ్రీకాంత్ కన్నుమూసినట్లు వైద్యులు ధృవీకరించారు. కొడుకు హఠాన్మరణంతో తల్లి, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మరోవైపు శ్రీకాంత్ మృతితో బుడుమలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు

**ఇరు పార్టీల్లో భారీగా ఆశావహుల**

హైదరాబాద్,జనవరి5((అక్షరం న్యూస్

రాష్ట్రంలో రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ వెలువడటంతో ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యలే లెక్క ప్రకారం కాంగ్రెస్, బిఆర్ఎస్ చెరొకటి గెల్చుకునే అవకాశం ఉంది. దీంతో ఇరు పార్టీల్లో ఆశావహులు తమవంతు ప్రయత్నాలు మొదలు పెట్టారు. సభ్యుల సంఖ్య రీత్యా కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు ఒక్కో స్థానం దక్కుతుంది. అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి దాదాపు పన్నెండు మంది లైన్లో ఉన్నారు. సీనియర్ల కోటాలో కొందరు, బీసీ కోటాలో ఇంకొందరు, మైనార్టీ కోటాలో మరి కొందరు తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన వారు కూడా తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ముషీరాబాద్, నిజామాబాద్ అర్బన్, అంబర్ పేట,నాంపల్లి సెగ్మెంట్ల నుంచి ఓడిపోయిన అంజన్ కుమార్ యాదవ్, షబ్బీర్ అలీ, రోహిన్ రెడ్డి, ఫిరోజ్ ఖాన్ తమ వంతు ప్రయత్నాలను ప్రారంభించారు. అయితే బీసీ కోటాలో తనకు అవకాశం వస్తుందని అంజన్ కుమార్ యాదవ్ భావిస్తున్నారు. మైనార్టీ కోటాలో తనకు దక్కుతుందని షబ్బీర్ అలీ అనుకుంటున్నారు. సీఎంకు సన్నిహితుడిగా పేరున్న రోహిన్ రెడ్డి రేసులో ఉన్నారు. ఆయనకు దక్కవచ్చనే ప్రచారం జరుగుతోంది. సీనియర్ల కోటాలో జానారెడ్డి, మధుయాష్కీ, చిన్నారెడ్డి, సంపత్ కుమార్, జగ్గారెడ్డి అవకాశం కోసం వేచి చూస్తున్నారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ పేరు కూడా పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఏఐసీసీ నేత సంపత్ కుమార్ రేసులో ఉన్నట్టు సమాచారం. వీరితో పాటు పారిజాత నర్సింహారెడ్డి, ఇనుగాల వెంకట్రామిరెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి. వీరిలో అధిష్టానం ఎవరి పేరు ఖరారు చేస్తుందో త్వరలోనే తేలనుంది. ఎన్నికలు జరగనున్న రెండు స్థానాల్లో ఒకటి బీఆర్ఎస్ కు దక్కుతుంది. ఈ సీటు కోసం ఏడుగురు తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నట్టు తెలుస్తోంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, నిరంజన్ రెడ్డి, పువ్వాడ అజయ్ లలో ఎవరికో ఒకరికి టికెట్ దక్కవచ్చని తెలుస్తోంది. వీరితోపాటు అసెంబ్లీ ఎన్నికల సమయంలో సీట్లు త్యాగం చేసిన ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి (జనగామ), తాటికొండ రాజయ్య( స్టేషన్ ఘన్ పూర్) ప్రయత్నాల్లో ఉన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో ఎమ్మెల్సీగా చేస్తామని హామీ ఇచ్చారని, తమకే దక్కుతుందనే భావనతో వారున్నారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి కోసం ప్రయత్నించి రిజెక్ట్ అయిన దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ సైతం ఆశిస్తున్నారు. అధినేత ఎవరికి గ్రీన్ సిగ్నల్ ఇస్తారన్నది హాట్ టాపిక్ గా మారింది.

# బిఆర్ఎస్‌లో భగ్గుమన్న వర్గవిభేదాలు



**తాండూరుపై సమీక్షలో పట్నం,పైలట్ వర్గాల ఘర్షణ**

హైదరాబాద్,జనవరి5((అక్షరం న్యూస్

బీఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికలపై దృష్టి సారించిన వేళ పార్టీలో విభేదాలు భగ్గుమంటున్నాయి. తాజాగా తాండూరుకు సంబంధించి నేతల మధ్య రచ్చ సాగింది. ఆయా జిల్లాలకు సంబంధించిన ఎంపీ స్థానాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి హరీశ్‌రావు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా తెలంగాణ భవన్‌లో చేవెళ్ల లోక్‌సభ కు సంబంధించిన సన్నాహక సమావేశం శుక్రవారం నాడు నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా లోక్‌సభ పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నాయకులు సమావేశానికి హాజరయ్యారు. ఒక్కో నియోజకవర్గం నుంచి 100 మందిని ఆహ్వానించారు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో తాండూరులో బీఆర్ఎస్ పార్టీ ఓటమి చెంది కాంగ్రెస్ గెలచింది. అప్పటి నుంచి పట్నం మహేందర్‌రెడ్డి, పైలట్ రోహిత్‌రెడ్డికి సంబంధించిన రెండు వర్గాలు ఒకరిపై ఒకరు అజమాయిషి చెలాయిస్తున్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికలకు పార్టీ కేడర్‌ను సమాయత్తం చేసి, వారి సలహాలు, సూచనలు స్వీకరించడంపై సమావేశంలో చర్చిస్తున్న సమయంలో తాండూర్ బీఆర్ఎస్ వర్గపోరు మరో మరోసారి భయటపడింది. కేటీఆర్, హరీష్‌రావు మరికొంతమంది సీనియర్ నాయకుల అధ్యక్షతన జరుగుతున్న సమీక్షా సమావేశంలో తాండూర్ నియోజకవర్గ నాయకుల మధ్య వివాదం చెలరేగింది. మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి సమావేశంలో మాట్లాడుతుండగా ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి వర్గీయులు అడ్డుకున్నారు. తాండూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ని పట్నం మహేందర్‌రెడ్డి భ్రష్టు పట్టించారని...మొన్నటి ఎన్నికల్లో పట్నం మహేందర్‌రెడ్డి అనుచరులు పార్టీకి అనుకూలంగా పనిచేయకపోవడంతోనే పైలెట్ రోహిత్‌రెడ్డి ఓడిపోయారని విమర్శించారు. దీంతో అక్కడే ఉన్న పట్నం మహేందర్‌రెడ్డి వర్గీయులు ÷లైట్ రోహిత్‌రెడ్డి అనుచరులతో వాగ్వాదానికి దిగారు. దీంతో సమావేశం రసాభాసగా మారింది. అదే సమయంలో పట్నం, పైలట్ మధ్య మాట మాట పెరిగి బాహాబాహీకి దిగారు.

# 92కు చేరిన జపాన్ మృతుల సంఖ్య

**242 మంది ఆచూకీ గల్లంతు**

హైదరాబాద్,జనవరి5((అక్షరం న్యూస్

జపాన్‌లో భూకంప మృతుల సంఖ్య 92కి చేరింది. గల్లంతైన వారి సంఖ్య 242కి చేరిందని అధికారులు శుక్రవారం తెలిపారు. జనవరి 1 నూతన సంవత్సరం రోజున 7.5 తీవ్రతతో భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. అనంతరం వందలాదిగా వచ్చిన ప్రకంపనలకు సుమారు 330 మంది గాయపడినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికీ సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, గురువారం మధ్యాహ్నం వాజిమాలోని వారి నివాసాల శిథిలాల నుండి ఇద్దరు మహిళలను బయటకు తీసినట్లు తెలిపారు. భూకంపం ధాటికి తీవ్రంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో నోటో ద్వీపకల్పంలోని ఓడరేవు నగరమైన వాజిమా కూడా ఒకటి. ప్రకంపనల తీవ్రతకు అగ్ని ప్రమాదం సంభవించడంతో వందలాది ఇళ్లు దగ్ధమయ్యాయి. ఇప్పటికీ ఆ ప్రాంతమంతా మసి, పొగ వ్యాపించి ఉన్నాయి. సుజు ప్రాంతం కూడా పూర్తిగా ధ్వంసమైంది.



ఫిషింగ్ బోట్లు మునిగిపోయాయి. సునామీ ధాటికి బోట్లు ఎగిరిపడ్డాయి. ఇషికావా ప్రాంతానికి విద్యుత్తు, నీటి సరఫరా నిలిచిపోయాయి. సుమారు 30,000 గృహాలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోగా, రెండు సమీప గ్రామాలు సహా 89,800 గృహాలకు నీటి పంపిణీ నిలిచిపోయింది. వందలాది మంది ప్రభుత్వ వసతి గృహాల్లో ఉన్నారు. అయితే ఇప్పటి వరకు 242 మంది ఆచూకీ లేకుండాపోయినట్లు తెలుస్తోంది. రెస్క్యూ బృందాలు సుమారు 72 గంటల పాటు తీవ్రంగా అన్వేషించారు. రెస్క్యూ ఆపరేషన్ గురువారం ముగిసిపోవడంతో.. 242 మంది ఆచూకీ కోసం వెతుకులాట ప్రారంభమైంది. సెల్ఫ్ డిఫెన్స్ దళాలు మిస్సైన వారి గురించి తీవ్రంగా వెతుకుతున్నట్లు తెలుస్తోంది. కూలిన ఇండ్ల కింద అనేక మంది చిక్కుకుని ఉంటారని భావిస్తున్నారు. సుజు, వాజిమా పట్టణాల్లో ఎక్కువగా ఇండ్లు కూలాయి. అక్కడ మిస్సైన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉన్నది. ఇప్పటికీ ఇంకా వేలాది ఇండ్లకు విద్యుత్తు, నీటి సరఫరా నిలిచిపోయింది. కొండచరియలు విరిగిపడడం, రోడ్లు బ్లాక్ కావడం వల్ల అనేక మంది దూరంగా ఉండిపోవాల్సి వస్తోంది. ప్రతి ఒక్కర్నీ గుర్తించే వరకు రెస్క్యూ ఆపరేషన్ ఆగదు అని జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా తెలిపారు. భూకంప బాధితుల కోసం ఈసారి బడ్జెట్‌లో 34 మిలియన్ల డాలర్లు కేటాయించినట్లు జపాన్ సర్కారు తెలిపింది.

## 12 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులు

- ప్రకటించిన రా(ష్ట ప్రభుత్వం

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జనవరి5(అక్షరం న్యూస్):** తెలంగాణ లో స్కూళ్ల కు రాష్ట ప్రభుత్వం సంక్రాంతి సెలవులు ప్రకటించింది జనవరి 12 నుంచి 17వతేదీ వరకు హాలిడేస్ ఉంటాయని తెలిపింది మిషనరీ స్కూళ్లకు మినహా అన్ని స్కూళ్ల కు ఈ సెలవులు వర్తిస్తాయని పేర్కొంది కాగా జనవరి 13న2వ శనివారం కాగా 14న భోగి15న సంక్రాంతి.16న కనుమ పండుగలు ఉన్నాయి .

## ఆరు గ్యారంటీల దరఖాస్తుల ఫారాలను ప్రారంభించిన.. వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు



**ఖమ్మం/ వైరా జనవరి 5 (అక్షరంన్యూస్):** శుక్రవారం ప్రజా పరిపాలన అభయహస్తం 6 గ్యారెంటీల6వ రోజు కార్యక్రమంలో భాగంగా వైరా మున్సిపాలిటీ 13వ వార్డ్ ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన ప్రజా పరిపాలన కార్యక్రమంకి అతిథులుగా మున్సిపల్ చైర్మన్ సుతకాని జైపాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు పాల్గొని అనంతరం వార్డ్ లోని ప్రజలు కు మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రజా పరిపాల పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు మాట్లాడుతూ ప్రజా పరిపాలన కార్యక్రమం ను అందరూ సద్వినియోగం చేసుకోగలరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కస్తాల సత్యనారాయణ , మున్సిపల్ కమిషర్ వి. కరుణాకర్ రెడ్డి, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు గ్రామ దీపికలు మున్సిపల్ సిబ్బంది. వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన కుటుంభాలు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవాలి

- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) జనవరి 5, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి లోని పూసాలలోని 13,14 వార్డుల్లో శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే విజయరమణారావు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆలస్యం చేయకుండా ఆరు గ్యారంటీలను అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నలభై ఎనిమిది గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాజీవ్ ఆరోగ్య శ్రీ పది లక్షలకు పెంపు రెండు గ్యారంటీలను అమలు చేసిందని తెలిపారు.నిరుపేదలందరికి సంక్షేమ పథకాలను అందించే దిశగా ప్రభుత్వం ముందుకు పోతుందని,అందులో భాగంగానే కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తామని అన్నారు. అర్హులైన కుటుంబాలు, దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. త్వరలోనే భూమాత పేరుతో రైతుల సమస్యలు పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్ పద్నాలుగ వ వార్డు కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ పదమూడవ వార్డు ఇంచార్జ్ సిద్ద తిరుపతి, జెడ్పీటీసీ మినుపాల స్వరూప ప్రకాష్ రావు, కాంగ్రెస్ నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, బిరుదు కృష్ణ, చిలుక సతీష్, వేగోళం అబ్బయ్య గౌడ్, సాయిరీ మహేందర్, శ్రీగిరి శ్రీనివాస్, సహకార సంఘం డైరెక్టర్ ఉస్తెం గణేష్ ,ఆర్పీలు,అంగన్వాడి ఆశ వర్కర్లు, ఏ.ఎన్ఎం లతో పాటు వివిధ శాఖ అధికారులు మున్సిపల్ సిబ్బంది లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారస్తురాలకి గొడుగును వితరణ అందజేసిన వైరా లైన్స్ క్లబ్ ప్రతినిధులు..




**ఖమ్మం వైరా జనవరి 5 (అక్షరంన్యూస్):**

తమ కుటుంబాల అవసరార్థమై తోపుడుబండ్లపై మారుతున్న ప్రకృతి పరిస్థితులను , ఎండ తీవ్రతలను భరిస్తూ వివిధ రకాల సామాగ్రి అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న మహిళలకు చేయూతనిచ్చే ఉద్దేశంతో నల్గొండ లయన్ హంగర్ రిలీఫ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ కె.వి ప్రసాద్ సహకారంతో గొడుగులను పంపిణీ చేయడం జరిగిందని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు.వైరా స్థానిక సైదులు స్వామి గుడి వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండలోనే ఉంటూ సామాగ్రి అమ్ముకుంటున్న మహిళలకు లయన్స్ క్లబ్ వారు ప్రత్యేకంగా తయారు చేయించిన గొడుగులను అందజేస్తూ ఆయన మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి కొల్లా రాంబాబు, మాజీ కార్యదర్శి రాయపూడి వెంకటేష్, సభ్యులు కట్ల సురేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమ చర్యలపై జనవరి 15తర్వాత ఉన్నతస్థాయి సమావేశం..





- ఐజేయూ, టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి పొంగులేటి హామీ...

**ఖమ్మం/ తల్లాడ జనవరి 5 (అక్షరంన్యూస్):** జర్నలిస్టుల ఇంటి స్థలాలు, సంక్షేమ చర్యలకు సంబంధించి జనవరి 15తర్వాత ఒకరోజు సంబంధిత ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని ఐజేయూ, టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం సాయంత్రం సచివాలయంలోని మంత్రి చాంబర్ లో ఐజేయూ అధ్యక్షులు కె.శ్రీనివాస్ రెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విరాహత్ అలీల నేతృత్వంలో ఐజేయు కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, టీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షులు కె.రాంనారాయణలతో కూడిన ప్రతినిధి బృందం భేటీ అయ్యి జర్నలిస్టుల సంక్షేమ చర్యలపై చర్చించింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల ఇంటి స్థలాలకు సంబంధించి గత ప్రభుత్వాలు ఇప్పటివరకు జారీ చేసిన జీవోలు, మెమోలను సేకరించాలని, అలాగే వాటి ద్వారా ఇచ్చిన స్థలాల వివరాలు, స్వాదీనం చేయకుండా ఉన్న స్థలాల వివరాలు, ఇకముందు ఇవ్వడానికి అనువైన స్థలాలను నిర్ధిష్టంగా పేర్కొంటూ నివేదికలు పంపించాలని రాష్ట్రంలోని 33 జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు ప్రతినిధి బృందానికి మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా ఇళ్ల స్థలాల విషయమై జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలతో పాటు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో కూడా గడిచిన రెండు దశాబ్దాలుగా ఇంటి స్థలాలు ఇవ్వనందున జర్నలిస్టులు అధిక సంఖ్యలో ఉన్నారనే విషయాన్ని ప్రతినిధి బృందం మంత్రి దృష్టికి తీసుకెళ్ళింది. వీటితో పాటు చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న జవహర్ లాల్ నెహ్రు జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ విషయాన్ని ఐజేయూ అధ్యక్షులు కె. శ్రీనివాస్ రెడ్డి ప్రస్తావించగా, ఈ విషయం తన దృష్టికి వచ్చిందని, ముఖ్యమంత్రితో చర్చించి తప్పని సరిగా పరిష్కారం చూపుతామని మంత్రి హామీ ఇచ్చారు. జర్నలిస్టుల నివేశన స్థలాలు, ఇతర సంక్షేమ చర్యలకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, జర్నలిస్టుల సంక్షేమ చర్యలపై ఒక విధానపరమైన ప్రకటన చేస్తామని ఆయన తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన వివిధ అంశాలపై టీయూడబ్ల్యూజే ఇచ్చిన 3పేజీల వివరణాత్మక వినతి పత్రాన్ని కులంకశంగా చదివి చర్చించిన మంత్రికి ప్రతినిధి బృందం కృత్తతలు తెలిపింది.

# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా..





- ప్రజాపాలన దరఖాస్తులను కట్టుదిట్టంగా ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆన్లైన్లో నమోదు చేయాలి..

- జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్

**ఖమ్మం/ తల్లాడ జనవరి 5 (అక్షరంన్యూస్ ):** ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రజాపాలన దరఖాస్తులను కట్టుదిట్టంగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రజా పాలన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసే అంశంపై డేటా ఎంట్రీ ఆపరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాపాలన కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక పోర్టల్ రూపొందించిందని, మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులను డేటా ఎంట్రీ ఆపరేటర్ లు ఆన్ లైన్ ప్రజాపాలన వెబ్ సైట్ లో నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజలు ప్రజాపాలన కార్యక్రమానికి వచ్చి తమ దరఖాస్తులు సమర్పించారని, అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు సదరు దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేయడం చాలా కీలకమని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే దిశగా డేటా ఎంట్రీ ఆపరేటర్లు దరఖాస్తుదారుల వివరాలను ఎలాంటి చిన్న పొరపాటు కూడా లేకుండా ఆన్లైన్లో భద్రపరచాలని కలెక్టర్ అన్నారు. ప్రజాపాలన వెబ్ సైట్ లో డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు లాగిన్ అందిస్తామని, మండలాలలో అవసరమైన మేర కంప్యూటర్లు, వేగవంతమైన అంతర్జాలం మొదలగు ఏర్పాట్లు చేశామని, వెంటనే దరఖాస్తులు ఆన్లైన్ లో నమోదు చేయడం ప్రారంభించి ప్రభుత్వం నిర్దేశించిన జనవరి 17 గడువు ఉన్నప్పటికీ, మన జిల్లాలో వచ్చిన ప్రజా పాలన దరఖాస్తులను పూర్తిస్థాయిలో సంక్రాంతి లోపు ఆన్లైన్లో నమోదు చేయాలని ఆయన తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసే సమయంలో దరఖాస్తుదారుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు నెంబర్, వారి కుటుంబ సభ్యుల వివరాలు, వారు దరఖాస్తు చేసుకున్న పథకాలకు సంబంధించిన వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా కట్టుదిట్టంగా నమోదు చేసి సమర్పించాలని కలెక్టర్ అన్నారు. ఆన్లైన్ ప్రక్రియ సూచించిన కేంద్రాలు, ఎంపిడివో, తహసీల్దార్, మునిసిపల్ కార్యాలయాలు తదితర దగ్గర మాత్రమే చేపట్టాలని ఆయన తెలిపారు. పర్యవేక్షణకు ప్రత్యేక అధికారుల నియామకం చేసినట్లు, ప్రక్రియను వారి సమక్షంలో చేపట్టాలని, సందేహాలుంటే వారితో నివృత్తి చేసుకోవాలని ఆయన అన్నారు. దరఖాస్తుల్లో ఉన్న వివరాలు నమోదు చేయాలని, యూజర్ ఐడి, లాగిన్ లు గోప్యంగా ఉంచాలని, ఇతరులకు ఇవ్వవద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ అప్పారావు, డిఆర్డీవో విద్యాచందన, డిపిఓ హరికిషన్, ఇడిఎం దుర్గాప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలి

- హైదరాబాద్ తెలంగాణ భవన్ జరిగే బిఆర్ఎస్ పార్టీ సమావేశాన్ని జయప్రదం చేయండి



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జనవరి.05/ అక్షరం న్యూస్:** ఈనెల 9వ తేదీన హైదరాబాద్ తెలంగాణ భవన్ లో బి.ఆర్.ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు అధ్యక్షతన జరగబోయే ఖమ్మం పార్లమెంటరీ బిఆర్ఎస్ పార్టీ సమావేశానికి పాల్వంచ పట్టణ, మండలాల నుండి అధిక సంఖ్యలో హాజరై ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కిలారు నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. పాల్వంచ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కిలారు నాగేశ్వరరావు స్వగృహంలో జరిగిన సమావేశంలో పాల్వంచ పట్టణ, మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగినది. ఈ సందర్భంగా ఈ సమావేశంలో పాల్గొన్నటువంటి నాయకులు ప్రసంగిస్తూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని బిఆర్ఎస్ పార్టీ సత్తాను చూపాలని, అలాగే త్వరలో జరగబోయే సర్పంచ్ మరియు ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు అయినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా ఆమోదాన్ని స్వాగతిస్తున్నామని తమ పార్టీ నాయకులు ఎవరు కూడా ఇతర పార్టీలోకి వెళ్లరని బిఆర్ఎస్ పార్టీలోనే ఉంటూ ప్రతిపక్షంగా వ్యవహరిస్తూ ప్రజల పక్షాన నిరంతర పోరాటం చేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చినటువంటి 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని అలాగే డిసెంబర్ 9న వరకు వేస్తామని చెప్పి రైతు భరోసా డబ్బులను ఈరోజు వరకు రైతులకు అకౌంటులలో వేయలేదని తక్షణమే ఆ డబ్బులను రైతుల ఖాతాలో వేయాలని, అలాగే ఎన్నికలకు ముందు పాల్వంచ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగాయని వాటి అన్నిటికి నిధులు మంజూరు చేసి పాల్వంచ పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కిలారు నాగేశ్వరరావు, జడ్పిటిసి బరపటి వాసుదేవరావు, ఎంపీపీ మడి సరస్వతి, కనకదుర్గ దేవస్థానం అధ్యక్షుడు మహిపతి రామలింగం, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ కాల్వ ప్రకాష్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామమూర్తి, కనకదుర్గ దేవస్థానం డైరెక్టర్లు ఎస్వీఆర్కే ఆచార్యులు, చింతా నాగరాజు, కిలారు నాగమల్లేశ్వరరావు, బండి చిన్న వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కనగాల బాలకృష్ణ, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, చల్లగుండ్ల వీరభద్రరావు, దాసరి నాగేశ్వరరావు, భూక్య చందు నాయక్, శీలం సమ్మయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తు ఫారాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు...

**- తహశీల్దార్ వీరభద్ర ప్రసాద్**



**భద్రాద్రి కొత్తగూడెం, పినపాక జనవరి 5( అక్షర న్యూస్ ):** ప్రజాపాలన దరఖాస్తు ఫారాలు,ప్రజా పాలన దరఖాస్తు ఫారాలు స్వీకరించే వేదిక వద్దనే అందుబాటులో ఉన్నాయని, ప్రజలు జిరాక్స్ కేంద్రాల వద్ద, మీసేవ సర్వీసు కేంద్రాల వద్ద కొనుగోలు చేయవద్దని పినపాక మండల తహశీల్దార్ వీరభద్ర ప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా ప్రజాపాలన దరఖాస్తు ఫారాలు విక్రయించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.సమయపాలన పాటిస్తూ ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కేంద్రాలలో అధికారులు అందుబాటులో ఉన్నారని,ప్రజలు ప్రజాపాలన దరఖాస్తులు నింపే క్రమంలో ఏమైనా సలహాలు సూచనలు కావాలన్నా ప్రజాపాలన కేంద్రంలో ఉన్న "హెల్ప్ డెస్క్" వద్ద నిర్భయంగా అధికారులను సంప్రదించి, ప్రజాపాలన దరఖాస్తులను పూరించి, అందజేయాలని తహశీల్దార్ వీరభద్ర ప్రసాద్ తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆమరణ దీక్ష చేశా..

**ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సోమయ్య**




**ఖమ్మం /తల్లాడ జనవరి 5 ( అక్షరంన్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆమరణ దీక్ష చేపట్టినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సోమయ్య అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ 2009 నవంబర్ 29 నాడు కరీంనగర్ జిల్లా ఆలుగునూరు మధ్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆమర నిరాహార దీక్ష కూర్చుని కేసీఆర్ ను అరెస్టు చేసి ఖమ్మం తీసుకొచ్చిన సందర్భంగా పాలేరు నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న తనపై కేసు నమోదైనట్లు తెలిపారు. తనను అరెస్టు చేసి వన్ టౌన్ లో కేసు పెట్టి లోక్ పర్టీ సుబ్బారావు 290/2009 అబ్దుల్ నవీన్ రిమాండ్ చేసి ఖమ్మం జిల్లా జైలుకు పంపించారని, అక్కడ 11 రోజులు పాటు రిమాండ్ లో ఉన్నానని తెలిపారు. ప్రజా ప్రతినిధులకు, అధికారంలో ఉన్న ప్రభుత్వాలకి తాము తెలంగాణ కోసం అనేక పోరాటాలు ఉద్యమాలు చేశానని గుర్తు చేశారు. కేసులు ఉంటేనే ఉద్యమకారులని ప్రజాపాలన కార్యక్రమంలో పొందుపరిచి నిబంధనలు పెట్టారని, దాన్ని పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మానస రమేష్, అశోక్ సింగ్, వడ్డీబోయిన వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన జర్నలిస్ట్ యాకన్న...



**భద్రాద్రి కొత్తగూడెం,కరకగూడెం జనవరి 5( అక్షర న్యూస్ ) :** మోతె గ్రామనికి చెందిన మెంతిని శంకర్ (గ్రామ పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్) గా విధులు నిర్వహిస్తున్నారు. గత డిసెంబర్ 31 వ తారీఖున వారి పూరి గుడిసె షార్ట్ సర్క్యూట్ తో కాలిపోవడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పీపుల్స్ డైరీ జర్నలిస్ట్ అండెం యాకన్న బాల్య మిత్రుడు ఐనటువంటి మెంతిని శంకర్ ను కలిసి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం కింద నగదును అందజేశారు . అలాగే ప్రతి ఒక్కరూ తమకు తోచిన సహాయం చేసి కుటుంబానికి అండగా ఉండాలని తెలిపారు...

## మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచ దేశాలకు ఆదర్శం

**- ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి**



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జనవరి 5, అక్షరం న్యూస్:** మన దేశ పురాతన సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ లోని ఆల్ ఫోర్స్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేసేందుకు పండుగ యొక్క విధానాన్ని జరుపుకునే పద్ధతులను విద్యార్థుల ప్రత్యక్షంగా నిర్వహించడం సంతోష కరమన్నారు. దీంతో విద్యార్థి దశలోనే విద్యార్థులకు పండుగ ప్రాముఖ్యత తెలుస్తుందన్నారు. సంక్రాంతి పండుగ వచ్చిందంటే గ్రామీణ ప్రాంతంలో ఇంటింటా అహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు. హరిదాసుల కీర్తనలు గంగిరెద్దుల విన్యాసాలు పిండి వంటల తయారీ, వ్యవసాయ పనులు గోదాదేవి కళ్యాణం బొమ్మల కొలువు లాంటి కార్యక్రమాలు అబ్బుర పరుస్తాయన్నారు. హరిదాసులు గంగిరెద్దుల వారికి నరేందర్ రెడ్డి ధాన్యాన్ని దానం చేయగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే మా ప్రభుత్వ పాలన..





**- మంత్రి పొన్నం ప్రభాకర్**

**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 5 (అక్షరం న్యూస్):** సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడే మా పాలన ఉంటుందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని ముల్కనూర్ గ్రామంలో మార్నింగ్ వాక్ లో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరా తీశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన 6 గ్యారంటీల్లో, రెండు గ్యారంటీలను అధికారంలోకి రాగానే నెరవేర్చామని స్పష్టం చేశారు. మిగిలిన నాలుగు గ్యారంటీలకు ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని, త్వరలోనే నాలుగు గ్యారెంటీలను అమలు చేస్తామని పేర్కొన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి, మండల అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య, కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిదురాల స్వరూప కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే




**- మంత్రి తుమ్మల సారధ్యంలో ప్రతి పేదోడి గుమ్మానికి కాంగ్రెస్ ప్రభుత్వ 6 గ్యారంటీలు**
**- బిఆర్ఎస్ పార్టీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలెవరు నమ్మి మోసపోవద్దు**
**- ఖమ్మం నగరంలో విజయవంతంగా కొనసాగుతున్న ప్రజా పాలన సభలు**
**- 51, 52వ డివిజన్ లో జరిగిన ప్రజాపాలన సభలో పాల్గొన్న మాజీ గ్రంధాలయ చైర్మన్ ఎం.డి.అశ్రిఫ్**

**ఖమ్మం జిల్లా /జడ్పిసెంటర్/ జనవరి.05/అక్షరం న్యూస్:** మంత్రి తుమ్మల నాగేశ్వరావు సారథ్యంలో ఖమ్మం నియోజవర్గంలోని ప్రతి పేదోడి గుమ్మానికి కాంగ్రెస్ ప్రభుత్వ 6 గ్యారంటీల పథకాలను అందుతాయని మాజీ గ్రంధాలయ చైర్మన్ ఎం.డి.అశ్రిఫ్ తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని 51, 52వ డివిజన్ లో జరిగిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ సభల్లో మాజీ సిటీ సెంట్రల్ లైబ్రరీ చైర్మన్ ,కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అశ్రిఫ్ పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పరివేక్షణలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తుందిలని, కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉన్న నమ్మకంతోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని తమ దరఖాస్తులను అధికారులకు అందజేస్తున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే తెలంగాణ ప్రాంత ప్రజలకు ప్రతి పేదవాడికి ఇల్లు, రేషన్ కార్డు, ఇతర మౌలిక సదుపాయాలు అందించిన ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని వారు గుర్తు చేశారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా 51,52 వ డివిజన్ పరిధిలోని ప్రజలకు దరఖాస్తు ఫారం పై ఉన్న అనుమానాలను క్లుప్తంగా వివరించారు. బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మొద్దని, ప్రజలను గందరగోళం చేసేందుకే దుష్ప్రచారం చేస్తున్నారని, తెల్ల రేషన్ కార్డు ఉంటేనే 6 గ్యారంటీలు అందుతాయంటూ బిఆర్ఎస్ పార్టీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలెవరు నమ్మి మోసపోవద్దని, బిఆర్ఎస్ పార్టీ కుట్రలో భాగంగానే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ,ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలు దరఖాస్తు చేసుకుంటే లబ్ధి పొందుతారని దురుద్దేశంతోనే బిఆర్ఎస్ పార్టీ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, తెల్ల రేషన్ కార్డు లేకపోయినా అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు డివిజన్ ఇంచార్జ్ వేముల వెంకట్ గారు మరియు మహమ్మద్ షారూక్, విక్కీ, ఖలీల్, నరేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ హయాంలో నిజమైన పారదర్శక ప్రజాపాలన వచ్చింది..

**- పొంగులేటి ప్రధాన అనుచరుడు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**




**ఖమ్మం/ తల్లాడ జనవరి 5 (అక్షరంన్యూస్):** అక్రమాలకు, బంధుప్రీతికి, పైరవీలకు ఆస్కారం లేకుండా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పక్షపాతం లేకుండా నిజమైన పారదర్శక ప్రభుత్వం వచ్చిందని, ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యాంటీ ల పథకం అమలు జరగటంతో తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉన్నారని, పొంగులేటి ప్రధాన అనుచరుడు డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ హర్షం ప్రకటించారు. ఈరోజు పండితాపురంలో ప్రజా పాలన గ్రామసభను ,ఎండిఓ, స్పెషల్ ఆఫీసర్, సర్పంచ్, ఎస్సై,, విద్యుత్తు, హెల్త్, అంగన్ వాడి అధికారుల సమక్షంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో తెలంగాణ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి, నెరవేర్చలేకపోయిందని బందు ప్రీతితో, పైరవీలతో తెలంగాణ ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని, మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణను, అప్పుల తెలంగాణగా మార్చిందని, ఈ విషయాన్ని కప్పి పెట్టి, తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ అని, దేశానికి తెలంగాణ మోడల్ అని అబద్ధాలు చెప్పుకున్న గత ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని, మళ్లీ ఇందిరమ్మ రాజ్యం వస్తేనే ప్రజల కోరికలు నెరవేరుతాయని, ప్రజలంతా సమిష్టిగా ఏకతాటిపై నిలిచి కాంగ్రెస్ పార్టీకి అఖండ మెజారిటీ కట్టబెట్టారని, వంద రోజులలో అమలు చేస్తామన్న గ్యారెంటీల పథకం అమలులో భాగంగా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం నెల రోజుల్లోనే ప్రజాపాలన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, దీనిపై ప్రజలంతా ఒక జాతర లాగా దరఖాస్తులు పెట్టుకోవడం,భారీగా స్పందించడం చాలా సంతోషంగా ఉందని, అధిక మెజారిటీ సాధించిన కోరం కనకయ్య



హయాంలో, గృహ నిర్మాణ శాఖ మాత్యులుగా ఉన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో బడుగు బలహీన వర్గాల, గిరిజనులు అధికంగా ఉన్న కామేపల్లి మండలానికి ఎక్కువ నిధులు సమకూర్చి అభివృద్ధి చేసుకుందామని,

ఈరోజు తోనే కాకుండా ఇది నిరంతర ప్రక్రియ లాగా కొనసాగుతూ ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అధికారులు, అనధికారులు ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులు డేటా ఎంట్రీ పూర్తి అయ్యే వరకు సిబ్బందికి ఎలాంటి సెలవులు అనుమతించబడవు

-ప్రతి రోజు డేటా ఎంట్రీ పై నివేదికలు అందచేయాలి...

-కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల...




**భద్రాద్రికొత్తగూడెంజిల్లా,కొత్తగూడెం/జనవరి5/అక్షరంన్యూస్ :** పటిష్ట పర్యవేక్షణ, భద్రత మధ్య ప్రజాపాలన దరఖాస్తులు డేటా ఎంట్రీ ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం నుండి నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు,తహసీల్దార్లు, ఎంపిడిఓలతో ప్రజాపాలన దరఖాస్తులు డేటా ఎంట్రీ ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండు షిఫ్ట్ ల్లో నమోదు ప్రక్రియ చేపట్టాలని చెప్పారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డుల వారిగా టీములు కేటాయించాలని చెప్పారు. ఆన్లైన్ ప్రక్రియ చేపట్టేందుకు లాగిన్స్ కేటాయించినట్లు చెప్పారు. దరఖాస్తులో ఉన్న అన్ని వివరాలు నమోదు చేయాలని, ఇతరత్రా వివరాలు నమోదు చేయొద్దని తెలిపారు. ప్రతి రోజు డేటా ఎంట్రీ పై నివేదికలు అందచేయాలని చెప్పారు. దరఖాస్తులు డేటా ఎంట్రీ పూర్తి అయ్యే వరకు సిబ్బందికి ఎలాంటి సెలవులు అనుమతించమని చెప్పారు. ఆపరేటర్లు, కంప్యూటర్లు ఏర్పాటుకు గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డుల వారిగా కార్యాచరణ తయారు చేయాలని చెప్పారు. ఆన్లైన్ ప్రక్రియ పర్యవేక్షణ కు ప్రత్యేక అధికారులను నియమించనున్నట్లు చెప్పారు. ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరణకు శనివారం ఒక్కరోజు మిగిలి ఉందని, ఎక్కువ సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేసిన ప్రజాపాలన దరఖాస్తులు బండిల్స్ చేసి భద్రపరచాలని చెప్పారు. ఏ ఒక్క దరఖాస్తు కూడా నమోదు కాకుండా ఉండటానికి వీల్లేదని చెప్పారు. ప్రభుత్వం అత్యంత చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంతంగా గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం పట్ల భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ కలెక్టర్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో దరఖాస్తులు ఆన్లైన్ ప్రక్రియను ఎలాంటి సమస్యలు రాకుండా పూర్తి చేయాలని తెలిపారు. శుక్రవారం జరిగిన ప్రజాపాలన గ్రామసభల్లో 51 గ్రామ పంచాయతీలు, 26 మున్సిపల్ వార్డుల నుండి 46470 గృహాల లబ్ధిదారుల నుండి 49257 దరఖాస్తులు స్వీకరించి నట్లు చెప్పారు. డిసెంబర్ 28 న ప్రారంభమైన ప్రజాపాలన గ్రామ సభల్లో 441 గ్రామ పంచాయతీ లు, 104 మున్సిపల్ వార్డుల్లో (మొత్తం 545) 309797 గృహాల నుండి 291827 దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. ఐదు గ్యారంటీ లు కాకుండా 14817 దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ రాంబాబు, మధుసూదన్ రాజు, డిపిఓ రమాకాంత్, జడ్పి సీఈఓ విద్యాలత, ఆర్ అండ్ బి ఈ ఈ భీంలా, సహకార అధికారి ఎన్ వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓ లు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సునీల్ దత్





**ఖమ్మం/ తల్లాడ జనవరి 5 (అక్షరంన్యూస్):** ఖమ్మం పోలీస్ కమిషనర్‌గా సునీల్ దత్ బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయానికి చేరుకున్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సీపీ విష్ణు యస్. వారియర్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు పోలీస్ అధికారులు మర్యాదపూర్వంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. 2014 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి సునీల్ దత్ ప్రస్తుతం హైద్రాబాద్ సిటీ ఈస్ట్ జోన్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ)గా విధులు నిర్వర్తిస్తూ ఖమ్మం సీపీగా బదిలీ అయ్యారు. గతంలో భద్రాచలం ఏఎస్పీగా, జాగిత్యాల ఏస్పీగా భద్రాద్రికొత్తగూడెం ఎస్పీగా పనిచేశారు. 2022 జులై నెలలో హైద్రాబాద్ డీసీపీగా బదిలీపై వెళ్ళారు. ప్రభుత్వ ఉత్తర్వుల నేపథ్యంలో శుక్రవారం ఖమ్మం పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..




- పదోన్నతుల ప్రక్రియ వేగవంతం, ఖాళీలన్నీ భర్తీ చేస్తాం
- ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ జనవరి -5 (అక్షరం న్యూస్):** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పదోన్నతుల ప్రక్రియ వేగవంతం అవుతుందని, ఖాళీలన్నీ భర్తీ చేస్తామని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడ లోని తన నివాసంలో టిఆర్టిఎఫ్ టేబుల్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రానికి నీళ్లు నిధులు నియామకాల్లో వివక్షత పై అవగాహన కల్పించి తెలంగాణ ఉద్యమంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించారని, రాష్ట్ర ఏర్పాటుతో సమస్యలు పరిష్కారమవుతాయని భావిస్తే మరిన్ని పెరిగాయన్నారు. విద్య రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బోధన సిబ్బందిని, మౌలిక సదుపాయాల కల్పన ప్రభుత్వ బాధ్యత అని,రాష్ట్ర ఏర్పాటు అనంతరం దశాబ్ద కాలంగా ప్రజలను ఓటర్లుగా చూశారని, ఆంగ్ల మాధ్యమములో విద్య కేవలము ప్రకటనలకు మాత్రమే పరిమితమైందన్నారు. నిరుపేదల పిల్లలకు ఆంగ్ల మాధ్యమంలో బోధన అందక పోవడంతో వారు ప్రైవేటు పాఠశాలల్లో చేరుతున్నారన్నారు. దీంతో ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థుల సంఖ్య తగ్గుతుందన్నారు. విద్యార్థులు లేరనే నెపంతో పాఠశాలలను మూసివేయడంతో నిరుద్యోగ యువకులకు అవకాశాలు తగ్గి పోవడంతో పాటు నిరుపేద వర్గాల పిల్లలకు ఉచిత విద్యాబోధన అందకుండా పోయిందన్నారు. పాఠశాలల్లో పిల్లలు లేరని హేతుబద్ధీకరణ నెపంతో ఉపాధ్యాయుల సంఖ్యను కుదించారని అన్నారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ పై సమీక్ష నిర్వహించారని, ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ వేగవంతం చేసి ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, మాట్లాడుతూ తక్షణమే 3 డి ఏ లను విడుదల చేసి, మంచి పిటమెంటుతో పిఆర్సి ప్రకటించాలన్నారు. అదేవిధంగా సిపిఎస్ ను రద్దుపరిచి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న నారాయణ, రాష్ట్ర కార్యదర్శులు ఆసాని అనిల్ రెడ్డి, గుగులోతు రమేష్ ,సిరిసిల్ల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోతుగంటి రమేష్, లక్కే లక్ష్మి రాజం, కొనరావుపేట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహేశుని లక్ష్మీనారాయణ, సుల్తాన్ రాజు, తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు బూట్ల శ్రీనివాస్, టిఆర్టిఎఫ్ సీనియర్ నాయకులు చింతపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలను అర్హత గల ప్రతి కుటుంబాలకు అందిస్తాం



**రాజన్న సిరిసిల్ల/ గంభీరావుపేట/ జనవరి 5(అక్షరం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమన్నీ అర్హత గల అన్ని కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని శుక్రవారం గంభీరావుపేట మండల ముచ్చర్ల గ్రామ పంచాయితీ ఆవరణ లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సదస్సును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొండురి గాంధీ కాంగ్రెస సీనియర్ నాయకులు ప్రజా ప్రతినిధులు నాయకులతో కలిసి ప్రారంభించారు.ప్రజా పాలన సదస్సుకు దరఖాస్తులను అందించేందుకు వచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరించారు.పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని క్షేత్రాధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తుందన్నారు.అలాగే ఆరు గ్యారంటీలను అమలు చేసి ప్రతి ఇంటికి చేరే విదంగా చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు.ప్రతి ఒక్కరు ప్రజా పాలన కార్యక్రమన్నీ సద్వినియోగం చేసుకొని ఆరు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో, ఎంపీటీసి స్వప్న రవిందర్ రెడ్డి,ఉప సర్పంచ్ రఘువెందర్ రెడ్డీ,ఎంపీడీవో శ్రీనివాస్,వార్డు సభ్యులుసెక్రెటరీశ్రీధర్,చింతవెంకటేశం,నాగభూషణం, వెంకట స్వామి గౌడ్,ఆవునూరి రమేష్,అరుణ్ రెడ్డి,బాలగౌడ్,ఎక్స్ ఎంపీపీ నర్రా అంజిరెడ్డి డైరెక్టర్ రాగుల అంజిరెడ్డి,బీసీ సెల్ మండల అద్యక్షుడు గుర్రం రాజాగౌడ్,గణేష్ గౌడ్,ఎండీ అజమ్,జోగు సురేష్,శ్రీనివాస్ పాల్గొన్నారుప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య..



**ఖమ్మం/ తల్లాడ జనవరి 5 (అక్షరంన్యూస్):** శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ, చేనేత, మార్కెటింగ్ శాఖా మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి, తుపాకుల యలగొండ స్వామీ తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో మీ మార్క్ చూపించారు

-అత్యున్నత పదవిని అధిరోహించాలి

-డా.వినీత్ జీ ని కలుసుకున్న బీఎస్పీ కామేష్...

**భద్రాద్రికొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/జనవరి 5/అక్షరం న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సేవలు అందించిన ఎస్పీ వినీత్ జీ తనదైన మార్క్ ను చూపించారని బీఎస్పీ జోనల్ ఇన్ ఛార్జ్ యెర్రా కామేష్ అభినందించారు. మాదాపూర్ డిసిపి గా బదిలీపై వెళ్తున్న ఆయనను శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అనేక చోట్ల నిఘా నేత్రలను ఏర్పాటు చేయడంలో జిల్లా ఎస్పీగా డా.వినీత్ జీ ప్రత్యేక దృష్టిని సారించారని అన్నారు. రౌడీషీటర్లు,పాత నేరస్తులకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించి వారు సన్మార్గంలో వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నారని అన్నారు.అసాంఘిక కార్యకలాపాలు,గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపారని కొనియాడారు.శాంతి భద్రతలను పరిరక్షించడంలో ఆయన చేసిన సేవలు అమోఘమని గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో వినీత్ జీ అత్యున్నత పదవులు అధిరోహించి ఉన్నత స్థాయికి వెళ్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు



## రోడ్డుపై కారును ఆపి వృద్ధురాలి దరఖాస్తు స్వీకరించిన ఎమ్మెల్యే



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 5/అక్షరం న్యూస్:** ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు శు క్రవారం పట్టణ కేంద్రంలో ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని హైదరా బాద్ వెళుతుండగా పట్టణంలోని అంబే ద్కర్ చౌక్ వద్ద అనూహ్య సంఘటన చోటు చేసుకుంది ఎమ్మెల్యే కారు అంబేద్కర్ చౌక్ వద్దకు రాగానే కొట్టాల గ్రామానికి చెందిన వృద్ధురాలు తన చేతితో కారు ఆపడానిని పరిశీలించిన ఎమ్మెల్యే మదన్మోహన్ రావు వెంటనే కారును ఆపి వృద్ధురాలి దగ్గరకు వెళ్లారు గత కరోన కాలంలో తన కుటుంబా నికి చెందిన ఐదుగురు సభ్యులు మరణిం చారని తాను ఒంటరిగా ఉంటున్నానని ఇ ప్పటివరకు తనకు ఎటువంటి ప్రభుత్వ స హాయం అందలేదని తనకు ఆదుకునే వారే లేరని ఏడ్చుకుంటూ తన బాధను వివరిం చగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు వెం టనే తన జేబులోంచి కొంత నగదును అం దించి ఆమెను ఓదార్చి ధైర్యాన్ని కల్పించా రు వెంటనే ఆమె పూర్తి వివరాలను వ్రాసు కొని ఆమెకు న్యాయం చేస్తానని హామీ ఇ చ్చారు ఎమ్మెల్యే వెంట మాజీ జెడ్పిటిసి షే క్ గయాజుద్దీన్ యూత్ అధ్యక్షుడు అజహ ర్ ఖాద్రి తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 5/అక్షరం న్యూస్:** ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని సదాశివ నగర్ మండలం మర్కల్ గ్రామానికి చెందిన చాకలి అంజయ్య కు మారుని వివాహ వేడుకల్లో శుక్రవారం ఎ ల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు పాల్గొ ని నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే వెంట మం డల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ యువజన పథకాన్ని సద్వినియోగం చేసుకోగలరు



**కొడకండ్ల,జనవరి05(అక్షరం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ పాలకుర్తి నియోజకవర్గం విశ్వకర్మ యువజన కోఆర్డినేటర్ సుంకరనేని కోటేశ్వర్ రావు కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కింద చేతివృత్తుల వారి కోసం కమ్మరి,కుమ్మరి,వడ్రంగి, టైలరింగ్ వృత్తులకు సంబంధించిన వారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.దీనిలో ఎంపికైన వారికి నాలుగు రోజుల పాటు బోధన వసతితో కూడిన శిక్షణా కార్యక్రమం ఉంటుందని తెలిపారు.వారికి ప్రతిరోజు 500 రూపాయల చొప్పున ఇస్తారని అంతేకాకుండ 15 వేల రూపాయల విలువైన ఇతరసామాగ్రి ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.శిక్షణ పూర్తయిన తర్వాత వారం రోజుల్లో వారి యొక్క బ్యాంక్ అకౌంట్ లో లక్ష రూపాయలు వేయడం జరుగుతుందని,ఆ తర్వాత దశలవారీగా మరో రెండు లక్షల రూపాయలను కూడా జమ చేయడం జరుగుతుందని,ఈ యొక్క పథకం ద్వారా బడుగు, బలహీన వర్గాలు ఉపాధి అవకాశాలు పెంచుకుంటా యని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరిని ఎంపిక చేయబడు తుందని ఈ సందర్భంగా తెలిపారు.

# గోదావరి నది వైపు వెళ్లకుండా సింగరేణి రోడ్డుకు అడ్డంగా వేసిన కంచెను తొలగించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**జ్యోతి నగర్ జనవరి 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** సింగరేణి యాజమాన్యం గోదావరి నది వైపు వెళ్లకుండా వేసిన ఫెన్సింగ్ లో తొలగించాలని రైతులు చేస్తున్న ఆందోళన మద్దతుగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ అండగా నిలిచారు. శుక్రవారం రైతులు చేస్తున్న డిమాండ్ తో మక్కాన్సింగ్ స్వయంగా డోజర్ నడిపి రోడ్డుకు అడ్డంగా ఉన్న ఫెన్సింగ్ తొలగించారు.






గత 30 సంవత్సరాల క్రితం పాముల పేట లింగాపూర్ మేడిపల్లి గ్రామాలకు రైతుల నుండి సింగరేణి ఓసిపి ఫోర్ ఏర్పాటు కొరకై రైతుల వద్దనుండి భూములను సేకరించిన యాజమాన్యం ఓసిపి 4 పనులు పూర్తి అయి మూసివేసి 5 గడిచిన స్థానిక పాముల పేట గ్రామానికి సంబంధించిన రైతులు వారి భూములలో సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుండగా అది ఒక్కటే కాకుండా పాముల పేట గ్రామానికి ఎవరు చనిపోయిన కూడా గోదావరి నది వైపు తీసుకువెళ్లడానికి ఈ పొలాల నుండే దారి ఉండగా కనీస మా దారి కూడా లేకుండా సింగరేణి యాజమాన్యం రైతుల నుండి సేకరించిన భూమికి ఫెన్సింగ్ వేసి గ్రామ ప్రజలు ఎవ్వరు కూడా అటువైపు వెళ్ళకుండా అడ్డుకోవడంతో గ్రామస్తులందరూ సింగరేణి యాజమాన్యంతో ఫెన్సింగ్ వేయకుండా ఆపి లొల్లి పెట్టుకోగా అక్కడే ఉండి రైతులు ఎమ్మెల్యే మఖాన్ సింగ్ రాజు ఠాకూర్ కు ఫోన్ చేసి అన్నా మా పరిస్థితి అధ్వానంగా ఉన్నది ఈ సింగరేణి యాజమాన్యం చేయబట్టి మేము ఇక బతికే పరిస్థితి లేదు ఈ కంచ వేసినట్లయితే మాకు కనీసం తిండికి కూడా ఇబ్బంది పడి చావల్సిన పరిస్థితి దయచేసి ఈ కంచను ఆపించండి అన్నా అని కోరడంతో తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ వెంటనే అక్కడికి చేరుకొని సింగరేణి యాజమాన్యం వేసిన కంచెను ఎమ్మెల్యే స్వయంగా డోజర్ పెట్టి దొబ్బి తెంచేసి సింగరేణి యాజమాన్యానికి పత్రిక ముఖంగా తెలియజేస్తున్న విలేజి రామగుండం పాముల పెట్టు లింగాపూర్ మేడిపల్లి భూనిర్వాసిత రైతులకు ఎలాంటి ఇబ్బంది తలపెట్టవద్దని వెంటనే ఫెన్సింగ్ వేసే పనిని ఆపివేయాలని తెలియజేశారు. ఈ విషయంపై అవసరమనుకుంటే ముఖ్యమంత్రి తో స్వయంగా మాట్లాడి సమస్య పరిష్కారానికి ఏర్పాటు చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు ప్రజా నాయకునిగా రైతుల పక్షపాతిగా ఆపదలో ఉన్నవారికి అండగా అన్న లా నిలిచారని ఇలాంటి ఎమ్మెల్యే ఎల్లవేళలా చల్లగా ఉండాలని కలకాలం ప్రజా పాలన చేయాలని ప్రజలు గ్రామస్తులు కొనియాడారు. ఎమ్మెల్యే గారి వెంట రామగుండం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్, మాజీ కౌన్సిలర్ దీటి బాలరాజు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్పాసి శ్రీనివాస్ పటేల్, అంతర్గాం మండల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్ గౌడ్, రామగుండం పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు సాదు రమేష్ పటేల్, 1వ, డివిజన్ అధ్యక్షులు బొద్దుల శంకర్, 1వ, డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు నామాల కుమార్ పటేల్, మైనారిటీ నాయకులు అత్తర్ పాష, ఎండి అలీమ్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి సుధాగోని సతీష్ గౌడ్, గ్రామస్తులు కుడుక సత్తయ్య, సుధామల్ల సాంబయ్య, జాబు కొమరయ్య, ఇసం పోచయ్య, కుడుక మల్లయ్య, ఇసం కొమురయ్య, సుధామల్ల ప్రభాకర్, లింగాపూర్ గ్రామం నుండి కాసర్ల మల్లేష్, ఖాన్ పెల్లి చంద్రయ్య లు లింగాపూర్ భూ నిర్వాసితులను తీసుకొచ్చి ఎమ్మెల్యే గారికి వినతి పత్రం ఇప్పించారు. తదితర రైతులు ప్రజలు వెంట ఉన్నారు.

# ఆటో రిక్షాలో ఇండియా సాహస యాత్రకు బయలుదేరిన న్యూజిలాండ్ టూరిస్టులు

**జ్యోతి నగర్ జనవరి 5 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** ఎన్టిపిసి రామగుండం లోని ఎఫ్సీఐ క్రాస్ రోడ్ వద్ద ఉన్న శాన్వి రెస్టారెంట్లో శు క్రవారం మధ్యాహ్నం ఓ వింత ఆటో రిక్షా ఆగింది. ఈ ఆటో రిక్షా కూర్మా కింగ్స్ అనే పేరుతో వింత వింత రంగుల్లో ఉండడంతో పలు రెడ్డి విశేషంగా ఆకట్టుకుంది. ఈ ఆటోలో ఉన్నది ఎవరా అని పలువురు రెస్టారెంట్ వద్ద గుమ్మిగుడారు ముగ్గురు విదేశీ యువకులు దిగి రెస్టారెంట్ వద్దకు వెళ్లడంతో అక్కడ ఉన్న యువకులంతా వారిని పలకరించి ఫోటోలు దిగారు. ఈ యువకులు ఐదు రోజుల క్రితం కేరళలోని కొచ్చి నుంచి 15 రోజుల ఇండియా సాహస యాత్రకు బయలుదేరారు న్యూజిలాండ్ కు చెందిన జూలియస్ టెన్స్, జాన్ కెనడి, హామిస్క్ మెలన్ ముగ్గురు కలిసి ఐదు రోజుల క్రితం కేరళకు వచ్చి అక్కడ నుంచి ఆటో కిరాయికి తీసుకొని బయలుదేరారు. హైదరాబాద్ హైటెక్ సిటీ నుంచి వారు శుక్రవారం మధ్యాహ్నం వరకు ఎన్టిపిసి చేరుకున్నారు. అక్కడి నుంచి మహారాష్ట్రలోని టైగర్ ఫారెస్ట్ సందర్శిస్తారు అనంతరం వారు ఎంచుకున్న రోడ్లలో గౌహుతికి వెళ్లి తిరిగి కేరళ చేరుకుంటారు. ఈ ముగ్గురు 26 ఏళ్ల యువకులు కేరళ నుంచి వస్తుండగా తమ ప్రయాణ అనుభవాలను పంచుకున్నారు. తాము వస్తున్న ప్రతి చోట స్థానికులు ఎంతో ఆనందంగా ఆహ్వానించారని అన్నారు వారి ప్రయాణంలో 10 లీటర్ల క్యాన్ లో వెంట పెట్రోల్ ఉంచుకున్నారు వారి లగేజీ మొత్తం ఆటో పైన కట్టుకుని మధ్యలో ముగ్గురు ఒకరి తర్వాత ఒకరు ఆటో నడుపుతూ ప్రయాణం కొనసాగించారు. అక్కడక్కడ సరిగా రూట్లు తెలియక ఇబ్బంది పడ్డామని తెలిపారు గూగుల్ మ్యాప్ ఆధారంగా వీరి ప్రయాణం కొనసాగుతోంది. ఎఫ్సీఐ క్రాస్ రోడ్ లోని శాన్వి రెస్టారెంట్లో వారు మధ్యాహ్న భోజనం కొనసాగించారు. శాన్వి రెస్టారెంట్ యజమాని వివేక్ వారికి స్వాగతం పలికారు కాగా వారితో సానిక యువకులు ఫోటోలు దిగి వారి అడ్రస్లు తీసుకొని ఉత్సాహంతో ప్రోత్సహించారు.



- పలుమార్లు విన్నవించుకున్న ఫలితం శూన్యం
- పట్టించుకోని అధికారులు చాలా రోజుల నుండి మురికి నీటి సమస్య
- సమస్య ను పరిష్కరించాలని కోరుతున్న గ్రామ ప్రజలు

**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/జనవరి5( అక్షరం న్యూస్ ):** గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలంటే మురికి నీటిని దాటుకొని వెళ్లాల్సి వస్తుందని రోగులు మండిపడుతున్నారు. చాలా రోజుల నుండి ప్రధాన రహదారిపై మురికి నీరు ప్రవహిస్తుంటే పాలకులు అధికారులు పట్టించుకోవడం లేదని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలంటే దారి సరిగా లేక వృద్ధులు మహిళలు చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతుంటే ఎందుకు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ అధికారులు పర్యవేక్షించి తగు చర్యలు తీసుకుని సమస్యకు పరిష్కారం చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.




# ఆరోగ్య కేంద్రానికి దారి ఏకాడ..!